విలేకరులు కావలెను

పెన్ సత్తా తెలుగు దినపత్రిక

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాప్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 305 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | శనివారం 28 మార్చి 2026 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool





# టీమ్ ఇండియాలా పనిచేద్దాం



- ఇంధన భద్రతకు భరోసానిద్దాం
- నిత్యావసర వస్తువుల సరఫరాపై రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టండి
- అక్రమ నిల్వదారులపై ఉక్కుపాదం మోపండి
- సంక్లిష్ట పరిస్థితులను విజయవంతంగా అధిగమిద్దాం
- అన్ని రాష్ట్రాల సీఎంలకు ప్రధాని మోదీ పిలుపు

పశ్చిమాసియా సంక్షోభం కారణంగా దేశంలో ఇంధన కొరత రాకుండా, వస్తు సరఫరాలో ఇబ్బందులు తలెత్తకుండా అప్రమత్తంగా వ్యవహరించాలని ప్రధాని మోదీ రాష్ట్రాల ముఖ్యమంత్రులకు పిలుపునిచ్చారు. గల్ఫ్ యుద్ధం నేపథ్యంలో భవిష్యత్తు పరిణామాలను ఎదుర్కొనేందుకు శుక్రవారం సాయంత్రం రాష్ట్రాల ముఖ్యమంత్రులు, కేంద్రపాలిత ప్రాంతాల లెఫ్టినెంట్ గవర్నర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని మోదీ మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు టీమ్ ఇండియాలా కలిసికట్టుగా పనిచేస్తే ప్రస్తుత సంక్లిష్ట పరిస్థితులను దేశం విజయవంతంగా అధిగమిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ముఖ్యమంత్రుల సూచనలు, సలహాలను ప్రధాని అభినందించారు.

- మిగతా2లో



# జై శ్రీరామ్

## అంతా రామమయం




### బాలరాముడికి సూర్య తిలకం

- అయోధ్యలో అద్భుత దృశ్యం
- స్వామివారి నుదుటిని తాకిన కిరణాలు
- అంబరాన్నంటిన శ్రీరామనవమి వేడుకలు

2లో

### భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

- పట్టువస్త్రాలు సమర్పించిన సీఎం రేవంత్ రెడ్డి దంపతులు
- భద్రాచలంలో సీతారాముల కళ్యాణానికి సతీసమేతంగా హాజరైన సీఎం రేవంత్
- స్వామివారికి పట్టువస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పణ
- ఆలయ విస్తరణలో భాగంగా రూ.351 కోట్ల పనులకు శంకుస్థాపన
- మూడు దశల్లో రూ.586 కోట్లతో ఆలయ అభివృద్ధికి ప్రణాళికలు






## అమెరికా కరెన్సీ నోట్లపై ట్రంప్ సంతకం

### చరిత్ర సృష్టించనున్న అధ్యక్షుడు

వాషింగ్టన్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ చరిత్ర సృష్టించనున్నారు. దేశ కరెన్సీ నోట్లపై సంతకం చేయబోయే తొలి అధ్యక్షుడిగా నిలవనున్నారు. ఈ విషయాన్ని అమెరికా ఆర్థికశాఖ ప్రకటించింది. త్వరలో జరగనున్న దేశ 250వ స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా ఈ నిర్ణయం

- మిగతా2లో

## ధరల మంటకు ఉపశమనం



- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ సుంకం కుదింపు
- లీటర్‌కు రూ.10 చొప్పున తగ్గింపు..
- చమురు కంపెనీలకు తగ్గనున్న భారం
- వినియోగదారులపై ప్రభావం పడకుండా కేంద్రం చర్యలు

- మిగతా2లో



### సామర్థ్యాలు పెంచుకుందాం..

## కలిసి సాగుదాం

### మిషన్ కర్మయోగిలో ఏపీ జాతీయ బెంచ్‌మార్కుగా నిలవడం గర్వకారణం

### 'ఎక్స్'లో సీఎం చంద్రబాబు

- మిగతా2లో

మిషన్ కర్మయోగిలో ఆంధ్రప్రదేశ్ జాతీయ బెంచ్‌మార్కుగా నిలవడం గర్వకారణమని.. సాంకేతిక ఆధారిత అభ్యాసంతో మెరుగైన పాలన అందించవచ్చనేందుకు ఇదే నిదర్శనమని ముఖ్యమంత్రి చంద్రబాబు పేర్కొన్నారు.



## నేపాల్ 47వ ప్రధానిగా బాలెన్ ప్రమాణం

కాఠ్‌మాండూ: రాప్ నుంచి నవతరం నాయకుడిగా ఎదిగిన బాలేంద్ర షా 'బాలెన్' (35) శుక్రవారం నేపాల్ ప్రధానిగా ప్రమాణం చేశారు. శీతల్ నివాస్‌లోని అధ్యక్ష కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో బాలెన్‌తో దేశ అధ్యక్షుడు రామ్ చంద్రపౌడెల్ ప్రమాణం చేయించారు. గతంలో కాఠ్‌మాండూ నగర మేయర్‌గా పనిచేసిన బాలెన్... ప్రజాస్వామ్యబద్ధంగా అతి పిన్న వయసులో దేశ ప్రధానిగా ఎన్నికై రికార్డు సృష్టించారు. ఆయన ప్రమాణ స్వీకారోత్సవంలో అరుదైన హిందూ, బౌద్ధ సంప్రదాయాల సమ్మేళనం కనిపించింది. ఏడుగురు బ్రాహ్మణులు శంఖనాదం

- మిగతా2లో



### మొక్కజొన్న రైతుల కోసం కేంద్రానికి

## సీఎం చంద్రబాబు లేఖ..

### మద్దతు ధర కల్పించాలని విజ్ఞప్తి

- మొక్కజొన్న రైతులను ఆదుకోవాలని కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ
- పడిపోయిన ధరలతో నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని విజ్ఞప్తి
- మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ అమలు చేయాలని కోరిన ఏపీ ప్రభుత్వం
- నష్టాన్ని పూర్తిగా కేంద్రమే భరించాలని లేఖలో పేర్కొన్న సీఎం
- మంత్రి అచ్చెన్నాయుడు నివేదికతో స్పందించిన ముఖ్యమంత్రి

- మిగతా2లో


## అమరావతిపై మీ స్టాండ్ ఏంటి?

### జగన్‌కు మంత్రి లోకేశ్ సూటి ప్రశ్న



- అమరావతి రాజధానిపై జగన్ వైఖరి చెప్పాలని మంత్రి లోకేశ్ డిమాండ్
- 'జే టర్న్ జగన్' అంటూ సోషల్ మీడియాలో విమర్శ
- ఒకే రాష్ట్రం, ఒకే రాజధాని తమ నినాదమని స్పష్టీకరణ
- టీడీపీ 44వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరపాలని శ్రేణులకు పిలుపు
- ఇంటిపై జెండా ఎగరేసి, సోషల్ మీడియా డీపీలు మార్చాలని సూచన

- మిగతా2లో



## ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు

- రెండింటిని బాంబులతో లక్ష్యంగా చేసుకున్న ఇజ్రాయెల్
- రేడియేషన్ వెలువడకపోవడంతో తప్పిన పెను ముప్పు
- ప్రతీకార దాడులకు టెహ్రాన్ సిద్ధం!
- పశ్చిమాసియాలో ఇజ్రాయెల్, అమెరికా అనుబంధ పరిశ్రమలను ఖాళీ చేయాలని ఉద్యోగులకు హెచ్చరిక
- శాంతి చర్చలపై తొలగని సందిగ్ధత
- హర్మూజ్‌ను తెరిచేందుకు ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకూ పొడిగించిన ట్రంప్
- పశ్చిమాసియాకు మరో 10 వేలమంది సైనికులను తరలించనున్న అమెరికా!
- అరాక్ భారజల రియాక్టర్ సముదాయం

- మిగతా2లో

# భద్రాచలంలో ఘనంగా సీతారాముల కళ్యాణం..

భద్రాచలం: దక్షిణ అయోధ్య భద్రాచలంలోని మిథిలా స్టేడియం లో రాములోరి షెండ్లి వేడుక అంగరంగ వైభవంగా జరిగింది. ముందుగా శ్రీసీతారాములను పల్లకిలో ఊరేగింపుగా మండపానికి తీసుకొచ్చారు. ఉదయం 10:30 గంటలకు స్వామివారి కల్యాణ సుట్టం పా రంభమైం ది. భక్తజనం జయజయధ్వానాల మధ్య సీతమ్మను జగదానంద కారకుడైన శ్రీరాముడు వరణ యమాడాడు. అభిజిత్ మూహూర్తం లోమధ్యాహ్నం 12గంటలకు సీతమ్మ మెడలో రామయ్య మాంగళ్ళ చారణ చేశారు. అనంతరం తలంబ్రాల వేడుక నిర్వ హించారు. ఆలయ అధ్యకులు ఇతర కార్యక్రమాలను సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. స్వామి అమ్మ వార్త కళ్యాణం కనులారా తిలకించేందుకు లక్షల మంది జనం మిథిలా స్టేడియానికి తరలిరావడం తో పరిసరాలు భక్తజనంతో కిక్కిరిసిపోయాయి. ఆ ప్రాంతమంతా జైశ్రీరామ్' నినాదంతో మార్మోగిం ది. రాష్ట్ర ప్రభుత్వం తరఫున స్వామివారికి సీఎం రేవంత్ రెడ్డి. గీత దంపతులు వస్త్రాలు, ముత్యాల తలంబ్రా లు సమర్పించారు. ఈ కళ్యాణోత్స వంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వ రరావు, పొంగులేటి శ్రీనివాస్డి, అడ్లూరి లక్ష్మణ్,. కొండా సురేఖ. ఎంపీ వేం నరేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

**బాలరాముడికి సూర్య తిలకం**

అయోధ్య: బాలరాముడు కొలువైన అయోధ్యలో శ్రీరామ నవమి వేడుకలు అంబరాన్నంటాయి. ఈసందర్భంగా ఆలయంలో అద్భుత దృశ్యం ఆవిష్కృ తమైంది. మధ్యాహ్నం సరిగ్గా 12గంటలకు స్వామి వారికి సూర్యకిరణాల తో తిలకం దిద్దారు. నాలుగు నిమిషాల పాటు సూర్యకిరణాలు రామ్లల్లా నుదుటిపై ప్రసరించాయి. బాల రాముడి దర్శనానికి దేశనలుమూలల నుంచి భక్తులు తరలివచ్చారు. దీంతో అయోధ్యలోని భవ్య రామ మందిరం భక్తుల తో కిటకిటలాడుతోంది. అంతకుముందు సరయూ నదిలో పుణ్యస్నానాలు చేసి ఆచరించారు. కాగా.. ఇది రామ్లల్లా విగ్రహ ప్రాణప్రతిష్ఠ జరిగిన వచ్చిన మూడో శ్రీరామ నవమి కావడం గమనార్హం.

# ధరల మంటకు ఉపశమనం

దిల్లీ: పశ్చిమాసియా సంక్షోభంతో ప్రపంచవ్యాప్తంగా ఇంధన ధరలు పెరిగిపోతున్న వేళ భారత ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకొంది. పెట్రోల్, డీజిల్‌పై విధిస్తున్న అదనపు ఎక్సైజ్ డ్యూటీని భారీగా తగ్గించింది. పెట్రోల్‌పై సుంకాన్ని లీటర్‌కు రూ.13 నుంచి రూ.3కు తగ్గించింది. డీజిల్‌పై లీటర్‌కు విధిస్తున్న రూ.10 సుంకాన్ని పూర్తిగా తొలగించింది. ఈ తగ్గింపు తక్షణమే అమల్లోకి వస్తుందని కేంద్ర ప్రభుత్వం తెలిపింది. ఈ మేరకు కేంద్ర ఆర్థిక శాఖ గురువారం అర్ధరాత్రి నోటిఫికేషన్ విడుదల చేసింది. తాజా నిర్ణయంతో లీటర్ పెట్రోల్‌పై విధిస్తున్న ఎక్సైజ్ సుంకం రూ.21.90 నుంచి రూ.11.90కి తగ్గింది. డీజిల్‌పై ఈ సుంకం లీటర్‌కు రూ.17.80 నుంచి రూ.7.80కి దిగి వచ్చింది. దేశవ్యాప్తంగా ఈ రెండు ఇంధనాల విక్రయాలు ఏడాదికి 17,500 కోట్ల లీటర్ల మేర జరుగుతాయని, ఎక్సైజ్ సుంకం తగ్గింపు వల్ల కేంద్రానికి రూ.1.75లక్షల కోట్ల మేర ఆదాయం తగ్గిపోతుందని అధికార వర్గాలు తెలిపాయి. ఇరాన్‌పై అమెరికా-ఇజ్రాయెల్ దాడులు ప్రారంభమైనప్పటి నుంచి అంతర్జాతీయ చమురు ధరలు దాదాపు 50 శాతం పెరిగాయి. అయినప్పటికీ, దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలైన హెచ్‌పీసీఎల్, బీపీసీఎల్, ఐఓసీ రిటైల్ ధరలను పెంచకుండా స్థిరంగా ఉంచాయి. దీనివల్ల ఆయా సంస్థలు తీవ్ర నష్టాలను ఎదుర్కొంటున్నాయి. ఈ నేపథ్యంలోనే ఎక్సైజ్ సుంకాన్ని కేంద్రం తగ్గించింది. ఈ నిర్ణయంతో రిటైల్ మార్కెట్‌లో పెట్రోల్, డీజిల్ ధరలు తక్షణమే తగ్గే అవకాశం లేకపోయినా ఇంధన ధరల భారాన్ని చమురు కంపెనీలు ప్రజల పైకి బదిలీ చేయకుండా ఉపకరించనుంది.

**ఇంధన లభ్యత పెంపునకు చర్యలు**

అంతర్జాతీయంగా ఒడిదుడుకుల నేపథ్యంలో దేశంలో ఇంధన లభ్యతను పెంచేందుకు డీజిల్, ఏవియేషన్ టర్బైన్ ఫ్యూయెల్ (ఏటీఎఫ్) ఎగుమతులపై విండ్‌ఫాల్ ట్యాక్స్(ఆకస్మిక లాభాలపై విధించే పన్ను)ను కేంద్రం విధించింది. ఎగుమతి చేసే డీజిల్‌పై లీటర్‌కు రూ.21.5, విమానాల ఇంధనంగా వినియోగించే ఏటీఎఫ్‌పై లీటర్‌కు రూ.29.5 పన్నును నిర్ణయించింది.

# టీమ్ ఇండియాలా పనిచేద్దాం

-మొదటిపేజీ తరువాయి

రాష్ట్ర ప్రభుత్వాలు ఆర్థిక, వాణిజ్య స్థిరత్వం, ఇంధన భద్రత, ప్రజాప్రయోజనాల సంరక్షణకు అగ్ర ప్రాధాన్యం ఇవ్వాలని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు. పారిశ్రామిక రంగాన్ని, సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయాలని సూచించారు.

**రైతుల ఇబ్బందుల నివారణపై..**

"వ్యవసాయ రంగంలో ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలి. ముఖ్యంగా ఎరువుల నిల్వ, పంపిణీపై దృష్టి సారిస్తే రాబోయే ఖరీఫ్ సీజన్‌లో రైతుల ఇబ్బందులను తప్పించడానికి వీలవుతుంది. వదంతులు, తప్పుడు సమాచారాల వ్యాప్తిపై అప్రమత్తంగా ఉండాలి. ప్రజల్లో భయాందోళనలను నివారించడానికి ఎప్పటికప్పుడు కచ్చితమైన, విశ్వసనీయ సమాచారం వ్యాప్తిలో ఉంచడం చాలా ముఖ్యం.

**కొవిడ్ అనుభవంతో సన్నద్ధం**

పశ్చిమాసియా సంక్షోభం వంటి క్లిష్ట పరిస్థితులను ఎదుర్కొన్న పూర్వానుభవం మనకుంది. కొవిడ్ మహమ్మారి సమయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిసికట్టుగా టీమ్ ఇండియాలా పని చేశాం. వస్తు సరఫరా, వాణిజ్యం, రోజువారీ జీవితాల్లో ఎదురైన సమస్యలను సమర్థంగా అధిగమించాం. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య ఉన్న ఆ సహకారం, సమన్వయమే గొప్ప బలం. ప్రస్తుతం పరిస్థితులు చాలా గతిశీలంగా ఉన్నాయి. నిరంతరం గమనిస్తూ తగిన వ్యూహాలు అమలుచేయాలి. ఇందులో రాష్ట్ర ప్రభుత్వాలదే కీలకపాత్ర.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల మధ్య నిరంతరం సమాచార మార్పిడి జరగాలి. దక్షిణాసియాలో తమ పౌరులున్న రాష్ట్రాలు వారి బాగోగులు చూడటం కోసం హెల్ప్‌లైన్లు ఏర్పాటు చేసి నోడల్ అధికారులను నియమించాలి. బాధిత కుటుంబాలకు అవసరమైన సమాచారాన్ని ఎప్పటికప్పుడు అందించడానికి జిల్లా స్థాయిలో యంత్రాంగాన్ని ఏర్పాటు చేయాలి.

**అక్రమార్కులపై కఠిన చర్యలు..**

అన్నిరకాల వస్తువుల సరఫరా సక్రమంగా సాగేలా చూడాలి. అడ్డంకులు సృష్టించే అక్రమార్కులపై కఠిన చర్యలు తీసుకోవాలి. ఇందుకోసం రాష్ట్రం, జిల్లా స్థాయిల్లో కంట్రోల్ రూమ్‌ల ఏర్పాటు చాలా ముఖ్యం. దీనివల్ల స్థానిక యంత్రాంగాన్ని అప్రమత్తంచేసి ఇబ్బందులను నియంత్రించడానికి వీలవుతుంది. నిత్యావసర వస్తువుల కొరత రాకుండా అందుబాటులో ఉంచడం వల్ల ప్రజల్లో తలెత్తే అనవసర భయాందోళనలను నివారించడానికి వీలవుతుంది. ఆన్‌లైన్ మోసాలు, నకిలీ ఏజెంట్లపై నిఘాపెట్టాలి. నౌకలు, అత్యవసర సరఫరాలు, మారిటైం ఆపరేషన్స్ విషయంలో ఎదురయ్యే సవాళ్లను పరిష్కరించేందుకు సరిహద్దు, తీరప్రాంత రాష్ట్రాలు అప్రమత్తంగా ఉండాలి.

**పరిశ్రమల సమస్యలపై..**

పరిశ్రమలు, ఎంఎస్‌ఎంఈలకు ఎదురయ్యే సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకొని ఉత్పత్తి, ఉద్యోగాలు స్థిరంగా కొనసాగేందుకు చర్యలు తీసుకోవాలి. అన్ని స్థాయిల్లో బలమైన సమన్వయ వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలి. రాష్ట్ర ప్రభుత్వాల ప్రధాన కార్యదర్శుల స్థాయిలో క్రమం తప్పకుండా సమీక్షలు నిర్వహించి పరిస్థితులను పర్యవేక్షించాలి.

**ప్రత్యామ్నాయ వనరులకు ప్రోత్సాహం..**

జీవ ఇంధనాలు, సౌర విద్యుత్తు, విద్యుత్తు వాహనాల్లాంటి ప్రత్యామ్నాయ వనరులను ప్రోత్సహించాలి. పైప్డ్ గ్యాస్ కనెక్షన్లను విస్తరించాలి. రాష్ట్రాల క్రియాశీలక భాగస్వామ్యం తో దేశీయంగా చమురు, సహజ వాయువు ఉత్పత్తిని పెంచాల్సిన అవసరం ఉంద"ని ప్రధాని మోదీ తెలిపారు.

**ప్రధాని మోదీకి అభినందనలు**

ప్రస్తుత పరిస్థితులపై కేంద్ర కేబినెట్ కార్యదర్శి టీవీ సోమనాథన్ ముఖ్యమంత్రులకు ప్రజెంటేషన్ ఇచ్చారు. రాష్ట్రాలు ఏం చేయాలన్నది చెప్పారు. ప్రధాని మోదీ నేతృత్వంలో కేంద్రం తీసుకుంటున్న ముందు జాగ్రత్త చర్యలను ముఖ్యమంత్రులు అభినందించారు.

పెట్రోల్, డీజిల్, ఎల్‌పీజీ నిల్వలు తగినంత ఉన్నాయని, అందువల్ల

అన్నిచోట్లా పరిస్థితులు నిలకడగా కొనసాగుతాయని తెలిపారు. పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ తగ్గించడాన్ని స్వాగతించారు. ప్రజల ప్రయోజనాలను రక్షించడానికి కేంద్రంతో కలిసి పనిచేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సహా పలు రాష్ట్రాల సీఎంలు పాల్గొన్నారు. ఎన్నికలు జరుగుతున్న రాష్ట్రాలకు ఈ సమావేశం నుంచి మినహాయింపునిచ్చారు.

# ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు

దుబాయ్: పశ్చిమాసియాలో యుద్ధం రోజురోజుకూ మరింత విధ్వంసకర రూపాన్ని సంతరించుకుంటోంది. ఇరాన్ అణుకేంద్రాలను లక్ష్యంగా చేసుకొని ఇజ్రాయెల్ శుక్రవారం వైమానిక దాడులు చేసింది. ఆ దేశంలో దాడుల ఉద్ధృతిని మరింత పెంచుతామనీ ప్రకటించింది. ఈ పరిణామాలపై తీవ్ర ఆగ్రహంతో ఉన్న టెహ్రాన్.. పశ్చిమాసియా వ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీలపై భీకర దాడులకు సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. ఉద్యోగులంతా ఆయా పరిశ్రమలు, కంపెనీలను వెంటనే విడిచి వెళ్లిపోవాలని అది హెచ్చరికలు జారీచేసింది. మరోవైపు, అమెరికా-ఇరాన్ మధ్య శాంతి చర్చల విషయంలో సందిగ్ధత కొనసాగుతోంది. సంప్రదింపులు బాగానే సాగుతున్నాయని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోసారి పేర్కొన్నారు. హర్మూజ్ జలసంధిని ఇరాన్ పూర్తిగా తెరిచేందుకు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకూ పొడిగిస్తున్నట్లు కూడా తెలిపారు. టెహ్రాన్ మాత్రం చర్చల ఊసెత్తడం లేదు. ఇక ఇరాన్‌లో భూతల దాడులకు సిద్ధమవుతోందన్న విశ్లేషణలకు బలాన్నిచ్చేలా.. పశ్చిమాసియాకు మరో 10 వేలమంది పదాతిదళ సైనికులను పంపేందుకు అమెరికా ప్రణాళికలు రచించిందంటూ 'వాల్‌స్ట్రీట్ జర్నల్' ఓ కథనాన్ని వెలువరించడం ఆందోళనను మరింత పెంచుతోంది. దాదాపు 2,500 మంది మెరైన్లతో అమెరికా నౌకల బృందం కూడా పశ్చిమాసియాకు చేరుకుంటున్నట్లు తెలుస్తోంది.

**భారజల రియాక్టర్, ఎల్లోకేక్ కేంద్రం లక్ష్యంగా..**

ఇజ్రాయెల్‌పై డ్రోన్లు, క్షిపణులతో ఇరాన్ శుక్రవారం కూడా దాడులకు దిగింది. దీంతో ఇజ్రాయెల్‌వ్యాప్తంగా సైరన్ల మోత వినిపించింది. తమ దేశంలో పౌర ఆవాసాలపై క్షిపణి దాడులను ఆపాలని టెహ్రాన్‌ను తాను, తమ ప్రధానమంత్రి బెంజమిన్ నెతన్యాహు హెచ్చరించినట్లు ఇజ్రాయెల్ రక్షణ మంత్రి కట్జ్ చెప్పారు. మాట వినకపోతే ఇరాన్‌లో దాడులను మరింత విస్తరిస్తామని, దాడుల ఉద్ధృతినీ పెంచుతామని పేర్కొన్నారు. అనంతరం కొన్ని గంటలకే.. ఇరాన్‌లో రెండు అణుకేంద్రాలపై దాడులు జరిగాయి. సెంట్రల్ ఇరాన్‌లోని యాజ్డ్ నగరంలో అర్దాకన్ ఎల్లోకేక్ ఉత్పత్తి కేంద్రంపై వైమానిక దాడి చోటుచేసుకుంది. పౌడర్ రూపంలో ఉన్న గాఢ యురేనియంను ఎల్లోకేక్ అంటారు. యురేనియం శుద్ధి ప్రక్రియలో దీని తయారీ ఒక భాగం. ముడి యురేనియం నుంచి మాలిన్యాలను తొలగిస్తే ఎల్లోకేక్ ఏర్పడుతుంది. ఇరాన్‌కు చెందిన అరాక్ భారజల రియాక్టర్‌పైనా బాంబులతో దాడి జరిగింది. ఈ రెండు అణుకేంద్రాలపై దాడులను ఇరాన్ ధ్రువీకరించింది. అయితే ప్రాణనష్టమేమీ జరగలేదని, రేడియేషన్ వ్యాప్తి ముప్పు కూడా లేదని స్పష్టం చేసింది. దీంతో పెను ముప్పు తప్పినట్లయింది. నిరుడు జూన్‌లోనూ అరాక్ సముదాయంపై ఇజ్రాయెల్ దాడి చేసింది.

ఇరాన్ అణుకేంద్రాలపై దాడులు జరిగాక.. పశ్చిమాసియావ్యాప్తంగా అమెరికా, ఇజ్రాయెల్ అనుబంధ పరిశ్రమలు, కంపెనీల ఉద్యోగులు తమ పనిప్రదేశాలను వీడాలని ఇస్లామిక్ రెవల్యూషనరీ గార్డ్ కోర్ (ఐఆర్‌జీసీ) హెచ్చరిక జారీచేసింది. పనిప్రదేశాలకు కనీసం కిలోమీటరు వ్యాసార్థంలోపు ఎవరూ ఉండొద్దని పేర్కొంది.

**ఇరాన్ అభ్యర్థనతో గడువు పెంపు: ట్రంప్**

హర్మూజ్ జలసంధిని పూర్తిగా తెరవడం కోసం ఇరాన్‌కు తాను ఇచ్చిన గడువును ఏప్రిల్ 6 వరకు పొడిగిస్తున్నట్లు ట్రంప్ ప్రకటించారు. అప్పటిదాకా ఇరాన్ ఇంధన కేంద్రాలపై దాడులు చేయబోమన్నారు. వాస్తవానికి 48 గంటల్లో హర్మూజ్‌ను తెరవాలని, లేకపోతే ఇరాన్ విద్యుత్కేంద్రాలు, ఇంధన మౌలిక వసతులపై భీకర దాడులు చేస్తామని ట్రంప్ ఇటీవల అల్టిమేటం జారీచేశారు. తర్వాత ఆ గడువును ఐదు రోజులకు పెంచారు. దాన్ని వచ్చే నెల 6 వరకు పొడిగిస్తున్నట్లు గురువారం 'ట్రూత్ సోషల్'లో తెలిపారు. యుద్ధం నిలిపివేతపై చర్చలు ఆశాజనకంగా ఉండటంతో ఇరాన్ అభ్యర్థన మేరకే ఈ నిర్ణయం తీసుకున్నానన్నారు. టెహ్రాన్ మరో 7 రోజుల గడువే అడిగిందని, తానే ఉదారతతో 10 రోజులిచ్చానని చెప్పారు. హార్ముజ్ గుండా 8 చమురునౌకలు వెళ్లేందుకు ఇరాన్ అనుమతించిందని ట్రంప్ తెలిపారు. వాషింగ్టన్‌కు టెహ్రాన్ ఇచ్చిన కానుకగా దాన్ని అభివర్ణించారు.

అమెరికా-ఇరాన్ నేతల మధ్య ముఖాముఖి చర్చల ఏర్పాటుకు తాము ముమ్మర ప్రయత్నాలు చేస్తున్నామని ఈజిప్టు తెలిపింది. ఇందులో భాగంగా తుర్కియే, పాకిస్థాన్ విదేశాంగమంత్రులతోనూ తాను గురువారం మాట్లాడినట్లు ఆ దేశ విదేశాంగ మంత్రి బదర్ అబ్దెలట్టీ తెలిపారు. తుర్కియే, పాక్‌లతో కలిసి తాము చేస్తున్న కృషి ఫలించి.. యుద్ధం ఆగిపోతుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

**ఆగని దాడులు**

అణుకేంద్రాలపై దాడులకు ముందు.. టెహ్రాన్‌లో బాలిస్టిక్ క్షిపణులు, ఇతర ఆయుధాల ఉత్పత్తికి ఇరాన్ ఉపయోగించే కేంద్రాలపై ఇజ్రాయెల్ దాడి చేసింది. పశ్చిమ ఇరాన్‌లో క్షిపణి లాంచర్లు, నిల్వ కేంద్రాలను కూడా లక్ష్యంగా చేసుకుంది. లెబనాన్ రాజధాని బీరుట్‌పై టెల్ అవీవ్ బలగాలు జరిపిన దాడిలో ఇద్దరు మృత్యువాతపడ్డారు. ఇజ్రాయెల్‌పై, గల్ఫ్‌లోని తమ పొరుగుదేశాలపై క్షిపణులతో, డ్రోన్లతో టెహ్రాన్ శుక్రవారమూ దాడులు చేసింది. బహ్రెయిన్, ఖతార్, యూఏఈల్లో పలుమార్లు సైరన్లు మోగాయి.

# సామర్థ్యాలు పెంచుకుందాం.. కలిసి సాగుదాం

-మొదటిపేజీ తరువాయి

ఈ పురోగతిని ముందుకు తీసుకెళ్లేందుకు అన్ని శాఖలు అడుగులు వేయాలని 'ఎక్స్' వేదికగా పిలుపునిచ్చారు. 'ప్రభుత్వ ఉద్యోగుల్లో పాలనా సామర్థ్యాల్ని బలోపేతం చేసేందుకు ఏప్రిల్ 2 నుంచి 8వ తేదీ వరకు సాధన సప్తాహం పేరుతో జాతీయ అభ్యాస వారోత్సవాలు నిర్వహించనుంది. ప్రతి ఉద్యోగి ఒక లక్ష్యంతో ఇందులో చురుగ్గా పాల్గొనడానికి, భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా తప్పనిసరి ఏఐ కోర్సు పూర్తి చేయడానికి ఇదొక గొప్ప అవకాశం. మన సామర్థ్యాల్ని పెంపొందించుకుంటూ.. సంస్థల్ని బలోపేతం చేస్తూ.. ప్రజలకు మెరుగైన సేవలందించే దిశగా కలిసి సాగుదాం' అని ఆకాంక్షించారు.

**రామరాజ్య ఆశయాల్ని ముందుకు తీసుకెళ్తా**

శ్రీరామనవమి సందర్భంగా అయోధ్య రామమందిరాన్ని సందర్శించిన జ్ఞాపకాల్ని సీఎం చంద్రబాబు గుర్తుచేసుకున్నారు. "ఆ దివ్య మందిరాన్ని, బాలరాముణ్ని దర్శించుకున్న జ్ఞాపకాలు ఎంతో సంతోషానిచ్చాయి. రాముడు నిలబడిన ధర్మం, న్యాయం, క్రమశిక్షణ, నిస్వార్థ సేవ అనే విలువలపై నా నమ్మకం మరింత పెరిగింది. వీటి స్ఫూర్తితో రామరాజ్య ఆశయాల్ని ముందుకు తీసుకెళ్తాను. మన యువత కూడా ఇదే మార్గంలో నడవాలి. గౌరవప్రదమైన జీవితాన్ని గడపాలి. ఆ రాముడి ఆశీస్సులతో అందరికీ శాంతి, సౌభాగ్యాలు కలగాలి" అని చంద్రబాబు ఆకాంక్షించారు.

# అమరావతిపై మీ స్టాండ్ ఏంటి? జగన్‌కు మంత్రి లోకేశ్ సూటి ప్రశ్న

అమరావతి రాజధాని అంశంపై వైసీపీ అధినేత జగన్ తన వైఖరిని స్పష్టం చేయాలని ఏపీ ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ డిమాండ్ చేశారు. "ఒకే రాష్ట్రం.. ఒకే రాజధాని మా నినాదం. అభివృద్ధి వికేంద్రీకరణ మా విధానం. అమరావతి పై మీ స్టాండ్ ఏంటి జే టర్న్ జగన్ గారూ?" అంటూ సోషల్ మీడియా వేదికగా ఆయన సవాల్ విసిరారు. రాజధానిపై తమ ప్రభుత్వ విధానాన్ని స్పష్టం చేస్తూనే, జగన్ ను లోకేశ్ సూటిగా ప్రశ్నించారు. "తెలుగువారి ఆత్మగౌరవం కోసం, అణగారిన వర్గాలకు అండగా మన తెలుగుదేశం పార్టీ పుట్టి 44 సంవత్సరాలైంది. తెలుగుదేశం కుటుంబ సభ్యులమైన మనకు ఇది గర్వకారణమైన సందర్భం. ఆవిర్భావ స్ఫూర్తి, ఐకమత్యం చాటే సమయం ఇది. ఇది ఒక చిత్రం కాదు... రాష్ట్ర ప్రగతి, ప్రజా సంక్షేమ, సకల శుభాల గెలుపుకు సంకేతమైన పసుపు జెండా ప్రస్థానం. మీ సోషల్ మీడియా ఖాతాలలో డీపీని పెట్టి, మీ ఇంటిపై పార్టీ జెండా ఎగరేసి 'నేను తెలుగు వాడిని... నాది తెలుగుదేశం పార్టీ' అని గర్వంగా చాటండి" అంటూ లోకేశ్ పిలుపునిచ్చారు.

# మొక్కజొన్న రైతుల కోసం కేంద్రానికి సీఎం చంద్రబాబు లేఖ..

రాష్ట్రంలోని మొక్కజొన్న రైతులు ఎదుర్కొంటున్న తీవ్ర సంక్షోభంపై ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్పందించారు. మార్కెట్‌లో ధరలు దారుణంగా పడిపోవడంతో నష్టపోతున్న రైతులను ఆదుకోవాలని కోరుతూ కేంద్ర వ్యవసాయ శాఖ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌కు ఆయన లేఖ రాశారు. ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తక్షణమే జోక్యం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో మొక్కజొన్న రైతులు పడుతున్న ఇబ్బందులను వ్యవసాయ శాఖ మంత్రి అచ్చెన్నాయుడు ఇటీవల ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఏడాది రబీలో రికార్డు స్థాయిలో సుమారు 4.83 లక్షల హెక్టార్లలో మొక్కజొన్న సాగైందని, దీనివల్ల ఉత్పత్తి పెరిగి ధరలు పతనమయ్యాయని వివరించారు. క్వింటాల్‌కు రూ.2,400 కనీస మద్దతు ధర ఉండగా, మార్కెట్‌లో కేవలం రూ.1,500 నుంచి రూ.1,700 మాత్రమే లభిస్తోందని, దీంతో పెట్టుబడి ఖర్చులు కూడా రాక రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని తెలిపారు.

మంత్రి నివేదికపై స్పందించిన చంద్రబాబు, రైతుల ప్రయోజనాలను కాపాడటమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మార్కెట్ ఇంటర్వెన్షన్ స్కీమ్ కింద ఏపీకి ప్రత్యేకంగా ప్రైస్ డెఫిషియన్సీ పేమెంట్ పథకాన్ని అమలు చేయాలని లేఖలో కోరారు. ఈ పథకం కింద అయ్యే నష్టాన్ని పూర్తిగా (100శాతం) కేంద్ర ప్రభుత్వమే భరించాలని, మొత్తం ఉత్పత్తిని పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కేంద్రం సానుకూలంగా స్పందిస్తే రాష్ట్రంలోని వేలాది మంది రైతులకు ఆర్థికంగా ఊరట లభిస్తుందని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు.

# అమెరికా కరెన్సీ నోట్లపై ట్రంప్ సంతకం

-మొదటిపేజీ తరువాయి

తీసుకున్నట్లు వెల్లడించింది. 1861 నుంచి అమెరికా కరెన్సీ నోట్లపై ఆర్థిక మంత్రి సంతకం ఉండడం సంప్రదాయంగా వస్తోంది. ఈ 165 ఏళ్ల సంప్రదాయాన్ని ట్రంప్ ఇప్పుడు బ్రేక్ చేయబోతున్నారు. ఆర్థికమంత్రి స్కాట్ బెసెంట్‌తో పాటు ట్రంప్ సంతకం ఉన్న తొలి 100 డాలర్ల నోట్లను జూన్‌లో ముద్రించనున్నట్లు ఆర్థికశాఖ పేర్కొంది. స్వాతంత్ర్య వేడుకలకు గుర్తుగా ట్రంప్ ముఖచిత్రంతో స్మారక నాణెం రూపొందించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నట్లు ఇటీవల వార్తలు వచ్చిన సంగతి తెలిసిందే. అందులోభాగంగానే తాజా నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. దీనిపై బెసెంట్ మాట్లాడుతూ.. తమ దేశం సాధించిన చరిత్రాత్మక విజయాలను గుర్తుచేసుకోవడానికి ఇంతకంటే గొప్ప మార్గం మరొకటి ఉండదని అభిప్రాయపడ్డారు.

# నేపాల్ 47వ ప్రధానిగా బాలెన్ ప్రమాణం

-మొదటిపేజీ తరువాయి

చేయగా మరో 108 మంది "స్వస్తి బచన్"గా నేపాలీలు పిలుచుకునే వేద మంత్రాలు పఠించారు. అలాగే 107 మంది బౌద్ధ లామాలు తమ ఆచారం ప్రకారం "మంగల్ బచన్" పారాయణం చేశారు. కొత్తగా బాధ్యతలు స్వీకరించిన బాలెన్‌కు భారత ప్రధాని మోదీ అభినందనలు తెలిపారు. ప్రధాని బాధ్యతలతో పాటు దేశ రక్షణ, పరిశ్రమ, వాణిజ్యం, సరఫరా మంత్రిత్వ శాఖలను బాలెన్ నిర్వహించనున్నారు. విదేశాంగమంత్రిగా శిశిర్ ఖనాల్ ప్రమాణం చేశారు. కొత్తగా ఏర్పాటైన బాలేంద్ర షా మంత్రివర్గం తొలిరోజే సమావేశమై కీలక నిర్ణయం తీసుకుంది. గత సెప్టెంబరు నెలలో జరిగిన జెన్ జీ ఉద్యమంపై దర్యాప్తు జరిపిన ఉన్నతస్థాయి కమిషన్ సిఫార్సులను తక్షణం అమలు చేయాలని నిర్ణయించింది.

3

PEN SATTA
Telugu Daily

పెన్ సత్తా

శనివారం 28 మార్చ్ 2026

# అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం

## కళ్యాణం కళ్లారా చూసేందుకు పోటెత్తిన భక్తులు అన్నసమారాధనతో ఆదర్శంగా నిలిచిన దంపతులు





**అచ్యుతాపురం, పెన్ సత్తా మార్చి 27:** మండల కేంద్రంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం భక్తిశ్రద్ధలతో అంగరంగ వైభవంగా జరిగింది. దివ్య కళ్యాణాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చి, ఆలయ ప్రాంగణం కిక్కిరిసింది. ఉదయం నుంచే భక్తులు బారులు తీరగా, పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి.

వేద పండితుల మంత్రోచ్చారణల మధ్య నిర్వహించిన కళ్యాణ వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణాన్ని మరింత ఘనతపరిచాయి. సంప్రదాయ పద్ధతుల్లో శ్రీరాముడుసీతమ్మవారిని కళ్యాణ మండపంలో ప్రతిష్ఠించి, శాస్త్రోక్తంగా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయ్ కుమార్ సీతారాముల కల్యాణాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయం మంగళ వాద్యాలతో మారుమోగింది. భక్తులు హారతులు సమర్పిస్తూ, కీర్తనలు, భజనలు చేస్తూ భక్తి పరవశంలో మునిగిపోయారు.

మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను చేకూర్చారు. కొంతమంది భక్తులు మొక్కులు తీర్చుకుంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఇదిలా ఉండగా, సీతారాముల కళ్యాణ మహోత్సవంలో భక్తి భావాన్ని సేవా రూపంలో చాటుతూ కొమ్మోజి ఈశ్వరరావు, నాగమణి దంపతులు ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. దివ్య కళ్యాణాన్ని పురస్కరించుకుని వారు శ్రద్ధాభక్తులతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతేకాకుండా, వందలాది మంది భక్తులకు భారీ స్థాయిలో అన్నసమారాధన ఏర్పాటు చేసి, తమ దాతృత్వాన్ని చాటుకున్నారు.



# నర్సీపట్నం కోర్టు సముదాయంలో అదనపు కోర్టు లు ఏర్పాటు.





**పరిశీలించిన జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు.**

**నర్సీపట్నం పెన్ సత్తా మార్చి 27:** నర్సీపట్నం కోర్టు సముదాయంలో అదనపు కోర్టు లు ఏర్పాటుకు కావలిసిన వసతి, సదుపాయల పరిశీలనకు జిల్లా ప్రధాన న్యాయమూర్తి చిన్నంశెట్టి రాజు శుక్రవారం సందర్శించించారు. ఆయనకు బార్ అసోసియేషన్ అద్యక్ష, కార్యదర్శుల మెట్టా ప్రభాకర్, అనిమిరెడ్డి శివ కృష్ణ స్వాగతం పలికారు. 2026-27 సం,నకు ప్రభుత్వం ఇక్కడ అదనపు జిల్లా మరియు సెషన్స్ జడ్జి కోర్టు, రెండవ అదనపు సివిల్ జడ్జి(జూనియర్ డివిజన్) కోర్టు మంజూరు చేసినది. వీటి ఏర్పాటుకు తదుపరి చేపట్టే చర్యల నిమిత్తం సీనియర్ సివిల్ జడ్జి షియాజ్ ఖాన్ పంపిన నివేదిక మేరకు ఆయన విచ్చేసి ఇక్కడ వసతిని పరిశీలించి, సంతృప్తి వ్యక్తం చేశారు.రెండవ ఫ్లోర్ కు సంబంధించి చేపట్టే పనులు గురించి రోడ్డు మరియు భవనాల అధికారులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం న్యాయవాదులు, కోర్టు సిబ్బంది తో సమావేశమయ్యారు.కోర్టు సముదాయంలో రెండవ బోర్ వెల్ కు భూమి పూజ చేశారు. ఈ కార్య క్రమంలో జూనియర్ సివిల్ జడ్జిలు జి స్పందన, కె రమేష్, ప్రభుత్వ సహాయ న్యాయ వాది లోకా లోవ రాజు, మున్సిపల్ స్టాండింగ్ కౌన్సిల్ కామిరెడ్డి సత్యనారాయణ పాలుగున్నారు.



# చెట్టుపల్లిలో ఘనంగా శ్రీరామనవమి వేడుకలు





**నర్సీపట్నం పెన్ సత్తా మార్చి 27:** మండలం చెట్టుపల్లి గ్రామంలో శ్రీ సీతారాముల వారి కళ్యాణం
అంగరంగ వైభవంగా గ్రామ పెద్దల సమక్షంలో శ్రీరామ యూత్ పర్యవేక్షణలో గ్రామ ప్రజల సహకారంతో శుక్రవారం ఘనంగా జరిగింది. నవ దంపతులు చేతులు మీదుగా శ్రీరాముని కళ్యాణం చేయటం ఆనవాయితీగా రావడంతో నవ దంపతులు పెద్ద సంఖ్యలో రాములవారి కల్యాణంలో పాల్గొన్నారు. అనంతరం నిర్వాహకులు అన్నసం సమాధానం నిర్వహించారు. భక్తుల సౌకర్యార్థం నిర్వాహకులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. నర్సీపట్నం మండల గ్రామీణ సబ్ ఇన్స్పెక్టర్ పి రాజారావు దంపతులు సీతారాముల కళ్యాణం లో పాల్గొని భక్తిశ్రద్ధలతో పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో ఉమ్మడి విశాఖ జిల్లా జనసేన ఉపాధ్యక్షుడు ఊడి చక్రవర్తి, శ్రీరామ్ యూత్ సంఘ సభ్యులు, చెట్టుపల్లి భజన బృంద సభ్యులు, గ్రామ సర్పంచ్ నాగరత్నం సూరిబాబు, వైస్ ఎంపీపీ రత్నం రమణ, మోపాడ సత్యప్రసాద్, కలిమి సత్తిబాబు, రెడ్డి రాజన్న, బంటు శ్రీనివాసరావు, ములగపాక నానాజీ, గజాల నానాజీ, కరణం సంతోష్, మట్ట సతీష్, పసుపులేటి అప్పలనాయుడు, పసుపులేటి రాజు, అధికారి శివా, పండూరి నర్సింగరావు, భీమరాజు, పచ్చికారి ఈశ్వరరావు అధిక సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.

## అంగరంగ వైభవంగా సీతారాముల కళ్యాణం.





**కవిటి గ్రామీణం, పెన్ సత్తా మార్చి 27: :** ప్రగడ పుట్టుగా గ్రామంలో శ్రీ కోదండరామ ఆలయ ప్రాంగణంలో సీతారాముల కళ్యాణ మహోత్సవం శుక్రవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ కళ్యాణాన్ని వీక్షించేందుకు భారీ సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఉదయం నుంచి పూజా కార్యక్రమాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. చిన్న జీయర్ స్వామి వారి శిష్య బృందం బల్లెడ. యజ్ఞనందం, బల్లెడ,శాంతరం, ప్రధాన అర్చకులు గారా అంగద రావు ఆధ్వర్యంలో సీతారాముల వారి కళ్యాణం కనులు విందుగా జరిగింది. బెందాళం శివయ్య దంపతులచే ఆ సీతారాముల వారిని సంప్రదాయ రీతిలో కళ్యాణమండపంలో ప్రతిష్టించి, కళ్యాణం నిర్వహించారు.ఆలయ ప్రాంగణం మంగళ వాయిద్యాలతో మారు మ్రోగింది. ముఖ్యంగా మహిళలు, చిన్నారులు ఉత్సాహంగా పాల్గొని వేడుకలకు ప్రత్యేక శోభను తెచ్చారు. కళ్యాణ అనంతరం భక్తులకు గ్రామ కమిటీ ఆధ్వర్యంలో నారాయణ సేవ చేశారు.

## శ్రీ సీతారాముల వారిని దర్శించుకున్న కూండ్రపు కృష్ణం నాయుడు దంపతులు



**పరవాడ పెన్ సత్తా మార్చి 27:** శ్రీరామనవమి పర్వదినాన్ని పురస్కరించుకుని పరవాడ మండలం వాడచీపురుపల్లి గ్రామంలోని ప్రసిద్ధి చెందిన రామాలయంలో శ్రీ సీతారాముల వారిని ఉత్తరాంధ్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షుడు కూండ్రపు కృష్ణం నాయుడు,సన్యాసమ్మ దంపతులు అత్యంత భక్తిశ్రద్ధలతో స్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించి,దంపతులు శ్రీ రామ చంద్రమూర్తి ఆశీస్సులు పొందారు. ఆలయ ప్రాంగణంలో భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై శ్రీరామనవమి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా కూండ్రపు కృష్ణం నాయుడు మాట్లాడుతూ, శ్రీరామనవమి పండుగ భారతీయ హిందూ సంస్కృతిలో అత్యంత పవిత్రమైనదని తెలిపారు. శ్రీరాముడి జీవితం సత్యం, ధర్మం, న్యాయం,కర్తవ్య నిష్ఠలకు ప్రతీక అని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ శ్రీరాముడి ఆదర్శాలను అనుసరించి జీవించాలని సూచించారు.ప్రజలందరికీ శాంతి, సౌభాగ్యం కలగాలని, సమాజంలో సౌహార్ద వాతావరణం నెలకొనాలని దేవుడిని ప్రార్థించినట్లు కృష్ణ నాయుడు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,గ్రామ పెద్దలు, స్థానిక భక్తులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## శ్రీరాముని ఆదర్శాలను ప్రతి ఒక్కరూ ఆచరించాలి

- శ్రీరామ నవమి వేడుకల్లో ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్

**రాజమహేంద్రవరం, పెన్ సత్తా మార్చి 27:** :శ్రీరామ నవమి సందర్భంగా నగరంలోని పలు రామాలయాలలో శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవాలు ఘనంగా జరిగాయి. ఈ వేడుకలకు సిటీ ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ హాజరై పూజలు నిర్వహించారు. నగరంలోని వివిధ ప్రాంతాల్లో ఉన్న రామాలయాలను సందర్శించి దేవాలయ కమిటీ సభ్యులు, భక్తులతో కలిసి కళ్యాణ మహోత్సవాల్లో పాల్గొన్నారు. జాంపేట పోలీసు క్వార్టర్స్ రామాలయంలో జరిగిన శ్రీరాముని కళ్యాణానికి హాజరయ్యారు. జిల్లా ఎస్పీ నరసింహ కిశోర్ దంపతులతో కలిసి ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్, మాజీ ఎమ్మెల్సీ ఆదిరెడ్డి అప్పారావు, నగర తొలి మహిళ మేయర్ ఆదిరెడ్డి వీర రాఘవమ్మ, అపర్ణ శ్రీరాముడిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదిరెడ్డి శ్రీనివాస్ మాట్లాడుతూ శ్రీరాముడు భారతీయ సంస్కృతి, సనాతన ధర్మానికి ప్రతీక అన్నారు. ఆయన జీవితం త్యాగం, న్యాయం, ధర్మం, నిజాయితీకి నిదర్శనమన్నారు. నేటి సమాజంలో ప్రతి ఒక్కరూ శ్రీరాముని ఆదర్శాలను అనుసరించి జీవిస్తే సమాజంలో సమస్యలు తీరిపోతాయన్నారు. ఈ కార్యక్రమాల్లో దేవాలయ కమిటీ సభ్యులు, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి..

- రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ
- అంగరంగ వైభవంగా శ్రీ సీతారామ కళ్యాణ మహోత్సవం.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పెన్ సత్తా మార్చి 27:** గోదావరి పుష్కరాల నాటికి ఆలయ తొలి దశ అభివృద్ధి పనులు పూర్తి చేస్తామని రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మంత్రి వర్యులు కొండా సురేఖ తెలిపారు.

శుక్రవారం భద్రాచలంలోని శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవ కార్యక్రమం అనంతరం మంత్రివర్యులు కొండా సురేఖ మీడియాతో మాట్లాడుతూ భద్రాచలంలోని శ్రీ సీతారాముల వారి కళ్యాణానికి ప్రాముఖ్యత ఉందని, దేశ వ్యాప్తంగా కోట్లాది మంది ప్రజలు శ్రీ సీత రామచంద్ర స్వామి కళ్యాణాన్ని వీక్షిస్తారని, ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత మూడవ సంవత్సరం మంత్రిగా తాను ఈ కళ్యాణ మహోత్సవ వేడుకల్లో పాల్గొనడం సంతోషంగా ఉందని అన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి భద్రాచలం ఆలయాన్ని అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో డిప్యూటీ సీఎం, స్థానిక మంత్రి వర్యుల సహకారంతో స్థానికంగా అవసరమైన భూ సేకరణ చేసిన తర్వాత, రాబోయే సంవత్సరం గోదావరి పుష్కరాలు జరుగుతున్న నేపథ్యంలో మొదటి విడత క్రింద భద్రాచలం ఆలయానికి 351 కోట్ల రూపాయలతో చేపట్టే అభివృద్ధి పనులకు నేడు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. గోదావరి పుష్కరాల సమయానికి ప్రస్తుతం చేపట్టిన అభివృద్ధి పనులు పూర్తి చేసేందుకు దేవాదాయ శాఖ కృషి చేస్తుందని అన్నారు. తర్వాత రెండవ విడత నిధులు విడుదల చేసుకొని కృష్ణ పుష్కరాల నాటికి అభివృద్ధి పనులు పూర్తి చేయడం జరుగుతుందని మంత్రి అన్నారు.

నేడు కళ్యాణ మహోత్సవాన్ని తిలకించిన భక్తులందరికీ శ్రీ రామచంద్ర స్వామి ఆశీస్సులు ఉండాలని, ప్రజా ప్రభుత్వానికి శ్రీరామచంద్రమూర్తి శక్తిని కల్పించి ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు ఆశీర్వదించాలని మంత్రి కోరారు.

ఈ ప్రెస్ మీట్ లో ప్రజాప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, తదితరులు హాజరయ్యారు.

# బంగారం పోగోట్టుకున బాధితులకు నిజాయితీగా అప్పగించిన, టి స్టాల్ వ్యక్తి,



**చేగుంట / పెన్ సత్తా మార్చి 27:** తూప్రాన్.పట్టణ పరిధిలో గల పోలీస్ స్టేషన్ వద్ద బంగారు నగల బ్యాగును పోగొట్టుకున్న వ్యక్తి, గంటల వ్యవధిలో పోలీసులకు స్వాధీనం, ఘటన టీ స్టాల్ నడిపే వ్యక్తి బంగారం బ్యాగును స్వాధీనం చేసుకొని నిజాయితీగా తూప్రాన్ పోలీసులకు అప్పగించారు, తూప్రాన్ పోలీస్ స్టేషన్ పరిధి అల్లాపూర్ గ్రామనికి చెందిన, నర్సింలు అనే వ్యక్తి తన కూతురు, బంగారు నగలు తీసుకుని దొంతి గ్రామానికి వెళుతుండగా.. బ్రాహ్మణపల్లి రైల్వే స్టేషన్ సమీపంలో ద్విచక్ర వాహనంపై నుండి బంగారం ఉన్న బ్యాగు కింద పడిపోవడంతో,పడిపోయిన బ్యాగును గమనించకుండా నర్సింలు వెళ్లిపోయారు.టీ స్టాల్ నడుపుతున్న నాగరాజు, కృష్ణ అనే వ్యక్తులకు ఈ బ్యాగ్ రోడ్డు పై పడి ఉన్న దాని గమనించి, దాని తెరిచి చూడగా బంగారు నగలు ఉన్నాయి అని గమనించి, వారు నిజాయితీగా పోలీసులకు సమాచారం రావడంతో అందించి బ్యాగును పోలీస్ అధికారులు అందజేశారు. బ్యాగులో తొమ్మిది తులాల బంగారం ఉంది, నిజా నిజాయితీగా పోలీస్ లకు అందించిన నాగరాజుకు, తూప్రాన్ డిఎస్పి నరేందర్ గౌడ్, రంగా కృష్ణ, ఎస్సై, గంగరాజు, ఘనంగా సన్మానించి అభినందించారు.

# పొలంపల్లి లో శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా



**చేగుంట / పెన్ సత్తా మార్చి 27:** చేగుంట : శుక్రవారం నాడు శ్రీరామ నవమి సందర్భంగా చేగుంట మండల కేంద్రంలో మరియు పొలంపల్లి గ్రామంలో టప్పు మేనక భాస్కర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, ఈ వేడుకలో గ్రామ పెద్దలు, యువకులు ప్రజలు పాల్గొని భక్తి శ్రద్ధలతో, నిర్వహించి గ్రామ ప్రజలు ఈ సంవత్సరం సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో సిరిసంపదలతో ఉండాలని, వారు కోరారు,ఈ కార్యక్రమంలో చేగుంట మండల్ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంగళరావు, టప్పు మేనక భాస్కర్, రెడ్డీపల్లి సర్పంచ్ నర్సింలు, ఉపా సర్పంచ్, పొలంపల్లి వడ్ల రామలింగం, అర్ మణికంఠ, పి నరేందర్, డి భూపాల్, అర్ అజయ్, నవీన్, సందీప్,సతీష్, నాగ చైతన్య, దినేష్, పాల్గొన్నారు,

# అంగరంగ వైభవంగా శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం.

- సిఎం ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా పాల్గొని పట్టు వస్త్రాలు, తలంబ్రాలు సమర్పణ.
- భక్తుల తాకిడితో కిక్కిరిసిన భద్రాద్రి క్షేత్రం.
- రూ. 351 కోట్లతో ఆలయ విస్తరణ తొలిదశ అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన సీఎం.
- శ్రీరామనవమి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహణ.



**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ పెన్ సత్తా మార్చి 27:** భద్రాచలంలోని శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం ఈ సంవత్సరం అంగరంగ వైభవంగా నిర్వహించారు. రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి సతీ సమేతంగా ఈ కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భద్రాచలం మిథిలా స్టేడియంలో నిర్వహించిన శ్రీ సీతా రామచంద్ర స్వామి వారి తిరుకళ్యాణ మహోత్సవం వేలాది భక్తుల మధ్య అత్యంత ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం తరపున ముఖ్యమంత్రి దంపతులు స్వామి, అమ్మ వార్లకు పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు.

మిథిలా స్టేడియంలో శ్రీ రామచంద్రస్వామి, సీతమ్మ వారికి పూజా కార్యక్రమం, అలంకరణ, తదితర కార్యక్రమాలు నిర్వహించి పెళ్లి కొనసాగించారు. శాస్త్రోక్తంగా నిర్వహించిన పూజా కార్యక్రమాలు, వేద మంత్రోచ్చారణల మధ్య జరిగిన కళ్యాణ మహోత్సవం ఆధ్యాత్మిక వాతావరణాన్ని సృష్టించింది. ఆలయ అర్చకులు సంప్రదాయబద్ధంగా అన్ని కార్యక్రమాలను నిర్వహించారు.

భద్రాచలం ఆలయం సర్వాంగ సుందరంగా అలంకరించబడగా, భక్తుల రాక పోకలతో క్షేత్రం కిక్కిరిసిపోయింది. తెలుగు రాష్ట్రాల నలుమూలల నుంచి వేలాదిగా తరలి వచ్చిన భక్తులు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి దర్శనం కోసం భారీగా తరలివచ్చి దర్శనం పొందారు. భక్తుల రద్దీ దృష్ట్యా అధికారులు విస్తృత ఏర్పాట్లు చేపట్టారు. త్రాగునీరు, అన్న ప్రసాదం, వైద్య శిబిరాలు, భద్రతా ఏర్పాట్లు పకడ్బందీగా నిర్వహించడంతో భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామివారిని దర్శించుకున్నారు. అంతకుముందు ఉదయం రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాచలం లోని శ్రీ సీతారామచంద్ర స్వామి ఆలయంలో స్వామి వారిని దర్శించుకున్నారు. అనంతరం ఆలయం వద్ద 351 కోట్లతో చేపట్టిన ఆలయ అభివృద్ధి తొలిదశ పనులకు భూమి పూజ నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జి మంత్రి వాకిటి శ్రీహరి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, సీతక్క, కొండా సురేఖ, ఎంపీ పోరిక బలరాం నాయక్, ఎమ్మెల్యే తెల్లం వెంకటరావు, అటవీ హక్కుల సంరక్షణ చైర్మన్ పొదెం వీరయ్య, న్యాయ మూర్తులు, ఎండోమెంట్ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా అయ్యర్, ఎండోమెంట్ కమీషనర్ హన్మంత రావు, జిల్లా కలెక్టర్ అంకిత్, ఎస్పీ రోహిత్ రాజ్, పీఓ బి. రాహుల్, అదనపు కలెక్టర్లు విద్యా చందన, వేణుగోపాల్, సబ్ కలెక్టర్ మృణాల్ శ్రేష్ఠ, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, ఇతర ప్రజా ప్రతినిధులు, సంబంధిత శాఖల అధికారులు, మీడియా ప్రతినిధులు, లక్షలాది మంది భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు.

# చింతకాని క్రైస్ట్ చర్చ్ ఆధ్వర్యంలో ప్రార్ధనా కూడిక



**చింతకాని పెన్ సత్తా మార్చి 27:** ప్రతినిధి. చింతకాని కేంద్రంలో గ్రామ మొదటి వార్డ్ సభ్యులు వేముల కొండల్ రావు (ఆకాష్ )గృహంలో.. ప్రార్థన కూడికను ఏర్పాటు చేశారు. ఈ కూడికకు ముఖ్య అతిథిగా ఆనంద్ పాల్ హాజరై క్రైస్తవులకు ఏసుక్రీస్తు నేర్పిన భక్తి బోధనలు క్రైస్తవ సోదరీ సోదరీమణులకు భక్తితో కలిసిమెలిసి సహృదయంతో మెలగాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో... స్థానిక పాస్టర్స్ జంగాల ప్రకాష్ బాబు, వెంకటేష్, సంఘ సభ్యులు... వేముల శ్రీను శ్రీనివాసరావు,ఏర్పుల అనిల్ కుమార్, తలారి లక్ష్మీనారాయణ, గంటెల కిరణ్, గుండెపోగు నరేష్, వేముల కిషోర్, తలారి గోపి,భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

## కన్నుల పండుగగా శ్రీ సీతారామ చంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం...



**చింతకాని పెన్ సత్తా మార్చి 27:** నాగులవంచ శ్రీ కోదండ రామాలయంలో శ్రీ సీతారాముల కళ్యాణం శుక్రవారం కన్నుల పండుగగా నిర్వహించారు. ఈ వివాహ మహోత్సవం వేడుకకి ముఖ్య అతిథులుగా రాయపూడి వెంకట రామారావు ఉషారాణి, రంజిత్ కుమార్ సౌమ్య దంపతులతో పాటు ,లి గట్ల అనిల్ కుమార్ (చార్టెడ్ అకౌంటెంట్ హైదరాబాద్) లక్ష్మి పావని (ఖమ్మం కోర్టు ఉద్యోగి) , కందిమళ్ల శ్రీను, రజిని దంపతులు పెళ్లి పీటలపై కూర్చొని శ్రీ సీతారాముల కళ్యాణం జరిపించారు. రామాలయం భక్తులతో కిక్కిరిసి , కోలాహలం గా కనిపించింది. తొలుత గడి సెంటర్ నుండి పెళ్లి కుమాడైన శ్రీరాముడికి సీతమ్మ తల్లి వారు ఎదుర్కోలు ఉత్సాహం నిర్వహించారు. ఆలయంలో బెల్లం పానకాన్ని భక్తులకు పంపిణీ చేశారు. నాగులవంచ గ్రామంలో పండుగ వాతావరణం లో ప్రతి ఇల్లు బంధువులతో కళకళలాడింది. కళ్యాణ మహోత్సవం అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలు, కళ్యాణ తలంబ్రాలు పంపిణీ చేయడంతో పాటు, ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. శ్రీరామ వేడుకలో మత్కేపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్వర రావు, నాగులవంచ శ్రీ కోదండరామలయ నూతన కమిటీ చైర్మన్ ముత్తినేని వెంకటేశ్వరరావు, సభ్యులు , గ్రామ సర్పంచ్ నారగాని రాంబాయి, ఉప సర్పంచ్ అంబటి శరత్ లతో పాటు , ఈ సందర్భంగా భక్తులు అధిక సంఖ్యలో హాజరై స్వామివారి ఆశీస్సులు పొందారు.

## చందాయిపేటలో ఇందిరమ్మ ఇళ్ల పరిశీలన ఇందిరమ్మ ఇళ్ల హౌసింగ్ ఏఈ రియాజ్

**చేగుంట పెన్ సత్తా మార్చి 27:** :చేగుంట మండలం చందాయిపేట గ్రామంలో నిర్మిస్తున్న (30) ఇందిరమ్మ ఇల్లును హౌసింగ్ ఏఈ రియాజుద్దీన్ గ్రామ పెద్దలు తాలూకా సాయిబాబా, చేగుంట మార్కెట్ కమిటీ డైరెక్టర్ ఎండి ముజామిల్, కలిసి సందర్శించారు వివిధ దశలో ఉన్న నిర్మాణం పనులు త్వర త్వరగా నిర్మాణం చేపట్టాలి నాణ్యతమైన ఇసుక స్టీల్ సిమెంట్ మిశ్రమాన్ని సరైన పద్ధతిలో వాడాలని వారు తెలిపారు,



## :పెద్దమ్మ గుడి నిర్మాణమునకు విరాళం అందించిన శాలివాహన (కుమ్మరి) బాల్రాజ్ ,ప్రవీణ్ కుమారు

**శ్రీరంగాపూర్ పెన్ సత్తా మార్చి 27:** :శ్రీరంగాపూర్ మండల్ వెంకటాపూర్ గ్రామంలో శుక్రవారం రోజున పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు వెంకటాపూర్ గ్రామ శాలివాహన కుమ్మరి నన్నూరు నాగన్న మనవలు బాలరాజ్, ప్రవీణ్ కుమార్ దైవ భక్తితో విరాళం అందించడం జరిగింది. గ్రామంలో అన్ని కులస్తులు తన వంతు ఆర్థిక సాయం అందించారు .కాబట్టి బాల్రాజ్ ,ప్రవీణ్ కుమార్ గారు తండ్రి క్రీస్తు శేషులు కుమ్మరి ఆంజనేయులు జ్ఞాపకార్థం పెద్దమ్మ గుడి నిర్మాణం కొరకు 10వేల రూపాయలు గ్రామ పెద్దలకు దేవాలయ మేనేజ్మెంట్ సభ్యులకు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు సూరగౌని ఎల్ల గౌడ్, మాజీ సర్పంచ్



కృష్ణయ్య మాజీ విద్యా కమిటీ చైర్మన్ గుమ్మడం కృష్ణయ్య ఈ పరశురాముడు కుమ్మరి గోపాల్ ఎరుకలి ముత్యాలు కుమ్మరి బాబు ఆంజనేయులు కుమ్మరి నాగన్న తదితరులు పాల్గొన్నారు.

# చింతకాని లో ఘనంగా శ్రీ రాములవారి కళ్యాణం.

- పట్టు వస్త్రాలు సమర్పించిన సర్పంచ్ కిలారు మనోహర్, రాణి దంపతులు.



**చింతకాని పెన్ సత్తా మార్చి 27:** చింతకాని మండల కేంద్రంలో శుక్రవారం నాడు శ్రీ సీతారామ స్వామి కళ్యాణం ఘనంగా గ్రామ పెద్దలు నిర్వహించారు.చింతకాని రామాలయం ఆవరణలో సీతా సమేత రాముల వారి కల్యాణ మహోత్సవం అర్చకులు ఫణిహారం గోపి చర్యాలు ఘనంగా నిర్వహించారు.స్వామి వారి కల్యాణ మహోత్సవానికి చింతకాని సర్పంచ్ కిలారు మనోహర్ బాబు దంపతులు,చెన్నకేశవ స్వామి వారి కళ్యాణ కమిటీ చైర్మన్ యండపల్లి శ్రీనివాసరావు దంపతులు పట్టు వస్త్రాలను సమర్పించి స్వామి వారి కల్యాణ మహోత్సవం లో కుటుంబ సమేతంగా పాల్గొని కల్యాణాన్ని తిలకించారు. అనంతరం స్వామి వారి సన్నిధి లో మహా అన్నధనా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ యొక్క కళ్యాణం మహోత్సవాన్ని గ్రామ పెద్దలు మరియు గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు

## చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం లో డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలో యన్.సి.డి కార్యక్రమం



**చింతకాని పెన్ సత్తా మార్చి 27:** చింతకాని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నందు ప్రోగ్రామ్ ఆఫీసర్ అరుణాదేవి మేడం డాక్టర్ అల్తాఫ్ ఆధ్వర్యంలోచీజణ కార్యక్రమం ఫీల్డ్ సిబ్బంది మరియు సూపర్వైజర్లు పిడిఎంవోస్ అందరితో ఏర్పాటు చేసి త్వరితగతినపూర్తి చేయాలని సూచించారు సూచించినారు ఈ కార్యక్రమంలో ఏ నేమ్స్ ఎన్సిడి సూపర్వైజర్ సత్యనారాయణ మరియు మురళీ వీరేందర్ కృష్ణారావు రేచల్ రాణి మొదలైన వారు పాల్గొన్నారు

# చిన్నమండవ గ్రామంలో ఉపవాస దీక్ష ప్రార్థనలు విజయవంతం..

- నాగులవంచ విచారణ గురువులు రఫెల్ ఫాదర్ ఆధ్వర్యంలో
- చిన్నమండవ ఆర్.సి.యం చర్చి సంగస్తులు ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం



**చింతకాని పెన్ సత్తా మార్చి 27: ప్రతినిధి.** చింతకాని మండల పరిధిలో ఉన్న చిన్నమండవ గ్రామం ఆర్.సి.యం చర్చిలో నాగులవంచ విచారణ గురువులు రఫెల్ ఫాదర్ ఆధ్వర్యంలో ఉపవాస దీక్ష కూడిక కార్యక్రమం శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వత్సవాయి విచారణ గురువులు జోషి ఫాదర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా జోషిఫాదర్ మాట్లాడుతూ. ఉపవాస ప్రార్థన అనేది దేవునితో ఆత్మీయ సాన్నిహిత్యాన్ని పెంపొందించుకుంటూ, పాప క్షమాపణ, ఆత్మీయ బలం, మరియు ప్రత్యేకమైన కార్యాల కోసం ఆత్మపూర్వకంగా చేసే విజ్ఞాపన. ఇది కేవలం ఆహారం మానేయడం కాదు, దేవుని వాక్యాన్ని ధ్యానిస్తూ, పశ్చాత్తాపంతో, హృదయపూర్వకంగా ప్రార్థించడం. బైబిల్‌లోని ప్రసిద్ధ ప్రవక్త యోనా కథనం, దేవుని ఆజ్ఞను ధిక్కరించి చేప కడుపులో మూడు రోజులు గడిపి, చివరకు నినెవె పట్టణానికి వెళ్లి దేవుని మాట చాటిచెప్పిన అద్భుతమైన జీవిత చరిత్ర. అవిధేయత, పశ్చాత్తాపం, దేవుని అపారమైన కృప మరియు ప్రేమను తెలియజేసే యోనా గ్రంథం, మానవులకు దేవుని మార్గదర్శకత్వాన్ని, క్షమాగుణాన్ని వెల్లడిస్తుంది. దేవుని అపారమైన ప్రేమ మరియు కృప - ఇది శిక్షించే దేవుడు మాత్రమే కాదు, క్షమించే దేవుడని ఈ సందర్భంగా తెలియజేశారు.

ఫాదర్ రఫెల్ మాట్లాడుతూ...దేవుని పట్ల ప్రేమ అనేది అత్యున్నత ఆధ్యాత్మిక స్థితి. ఇది దేవుడు మనల్ని మొదట ప్రేమించినందున, విశ్వాసంతో ఆయనకు పరిపూర్ణంగా సమర్పించుకోవడం ద్వారా కలుగుతుంది. పూర్ణహృదయంతో, విశ్వాసంతో ఆయన్ను ఆరాధించడం, ఆయన మాటను పాటించడం మరియు తోటివారిని ప్రేమించడం ద్వారా ఈ ప్రేమను వ్యక్తపరచవచ్చు. దేవుడు మనల్ని మనం ఎవరైనా, ఎలా ఉన్నా సరే పరిపూర్ణంగా ప్రేమిస్తాడు. దేవుని ప్రేమకు అత్యున్నత నిదర్శనం యేసు క్రీస్తు త్యాగం. ప్రార్థన ద్వారా నిరంతరం దేవునితో సంభాషించడం వల్ల మీకు,మీ కుటుంబాలు ఆశీర్వాదంగా ఉంటుందని తెలియపరిచారు తదనంతరం వచ్చిన భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తిర్లాపురం గ్రామ సర్పంచ్ చాపలమడుగు వీరబాబు మరియు వివిధ గ్రామాల నుండి దీక్ష బ్రదర్, సిస్టర్స్, సంఘస్తులు, పంతులు, గ్రామస్తులు తిర్లాపురం, సీతంపేట, పాతర్లపాడు, నాగులవంచ రైల్వే కాలనీ, గ్రామాల నుండిభక్తులు విశ్వాసులు, తదితరులు పాల్గొన్నారు.

## మండల పరిధిలో ఉన్న వర్కుడు పెల్లి,సంఘం,మొగిలిపాక గ్రామాలలో, శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు.





**వలిగొండ మండలం పెన్ సత్తా మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండదయాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వర్కుడు పెల్లి గ్రామంలో, సంఘం గ్రామంలో, మొగిలిపాక గ్రామంలో, శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించినారు, కళ్యాణ మహోత్సవంలో కంకణం యజ్ఞోప దారణం అర్చక స్వాములతో, స్వామివారికి జీలకర్ర బెల్లం నిర్వహించి అమ్మవారికి స్వామివారికి వేద పండితుల మంత్రోచ్ఛారణ తో ఘనంగా కళ్యాణం మహోత్సవం కమిటీ సభ్యుల సమక్షంలో నిర్వహించినారు, వర్క్ పెల్లి గ్రామంలో స్వామివారికి పట్టు వస్త్రాలు గ్రామ సర్పంచ్ సమర్పించినారు,అన్నదానం కళ్లెం యాదగిరి రెడ్డి కుటుంబ సభ్యులు కొడుకు వేణుగోపాల్ రెడ్డి అన్న వితరణ ఏర్పాటు చేసినారు, అమ్మవారి పట్టు చీర గంధ మల్ల బాలయ్య దంపతులు వేలంపాటలో స్వీకరించినారు, స్వామివారి లడ్డు ప్రసాదం వేలం పాటలో పరమేష్ స్వాతి దంపతులు స్వీకరించినారు, వారికి అర్చకులు శాలువాతో సన్మానం చేసి అభినందనలు తెలిపినారు, వర్కుడు పెల్లి గ్రామంలో స్వామివారి కల్యాణోత్సవంలో మాజీ ఎమ్మెల్యే పైళ్ళ శేఖర్ రెడ్డి పాల్గొన్నారు, సంఘం గ్రామంలో గ్రామ సర్పంచ్ తాడూరు లలిత లింగస్వామి స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించారు, అన్నదానం సురకంటి చంద్రారెడ్డి స్వరూప కుటుంబ సభ్యులు ఏర్పాటు చేసినారు, మొగిలి పాక గ్రామంలో సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినారు,స్వామివారికి పట్టు వస్త్రాలు గుడి చైర్మన్ లక్ష్మారెడ్డి దంపతులు సమర్పించినారు, వచ్చిన భక్తులకు అన్నం దానం పులిపాలుపుల రాములు గౌడ్ కుటుంబ సభ్యులు ఏర్పాటు చేయించినారు, ఈ కార్యక్రమంలో మామిడి సత్తిరెడ్డి ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి మద్దసాని నవీన్ రెడ్డి మొగిలి పాక గోపాల్ బజరంగ యూత్ సభ్యులు ముద్దసాని రఘుపతి రెడ్డి సిద్దయ్య చారి నరేంద్ర చారి, కుర్కుడు పెల్లి గ్రామపంచాయతీ పాలకవర్గం మాజీ సర్పంచి లు గ్రామ పెద్దలు, సంగం గ్రామంలో గ్రామ పంచాయతీ పాలకవర్గం మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు మరియు అధిక సంఖ్యలో ప్రజలు పాల్గొన్నారు.

## కాకతీయ దేవాలయమును సందర్శించిన అనిల్ కుమార్ వెర్పుల కుటుంబ సభ్యులు



**చింతకాని పెన్ సత్తా మార్చి 27: ప్రతినిధి.** వరంగల్ పట్నంలోని పురాతత్వ కాకతీయులు చెక్కిన వేయి స్తంభాల గుడి ని శుక్రవారం మధిర సోషల్ మీడియా కోఆర్డినేటర్ అనిల్ కుమార్ కుటుంబ సభ్యులు సందర్శించారు. వారు పిల్లలకి గుడి యొక్క ప్రాముఖ్యతని కాకతీయల గురించి పాఠ్య పుస్తకాల్లో ఉన్న కట్టడాలను గురించి తెలియజేశారు.

## శ్రీ శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించిన భీమిడి మహేందర్ రెడ్డి లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు.





**వలిగొండ మండలం పెన్ సత్తా మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న వర్కుడిపెల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం కమిటీ సమక్షంలో అంగరంగ వైభవంగా నిర్వహించినారు. ఈ కళ్యాణ మహోత్సవంలో భీమిడి మహేందర్ రెడ్డి లక్ష్మి దంపతులు కుటుంబ సభ్యులు పాల్గొని స్వామివారి కళ్యాణ మహోత్సవాన్ని కనుల్లారా ఆస్వాదించినారు, సీతారాముల కళ్యాణం మహోత్సవం గుడికి లక్ష ఇరవై వేల రూపాయలు విరాళం అందజేసినారు, వీరిని ప్రధాన అర్చకులు లక్ష్మీనరసింహచారి శాలువాతో సన్మానం చేసి అమ్మవారి ఆశీస్సులు కలగాలని దీవించినారు. భీమిడి మహేందర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ గతంలో కూడా రామాలయం పునర్నిర్మాణ గుడి కోసం మూడు లక్షల రూపాయలు విరాళం అందజేసినానని, రామాలయం మండపం నిర్మాణానికి ఐదు లక్షల రూపాయలు విరాళంగా అందజేసినానని, శ్రీ సీతారాముల కళ్యాణ మహోత్సవం, మొదటి పండుగ కోసం మూడు లక్షల 50వేల రూపాయలు డొనేట్ చేసినానని, గ్రామంలో ఆంజనేయస్వామి గుడి పునర్ నిర్మాణం కోసం మూడు లక్షల 50,000.రూపాయలు మరియు ప్రారంభోత్సవం లో అర్చకుల ఖర్చు నిమిత్తం ఒకలక్ష 50 వేల రూపాయలు విరాళంగా అందజేసినానని, గ్రామంలో ప్రతి సంవత్సరం దుర్గామాత దగ్గర ఉత్సవాలు జరిపేటందుకు మండపందిమ్మె 50వేల రూపాయల తోటి ఏర్పాటు చేసినానని అన్నారు, ,గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం రెండు లక్షల రూపాయలు ఇవ్వడం జరిగిందని దాదాపు గ్రామ అభివృద్ధి కోసం ఇప్పటివరకు 20 లక్షల 70 వేల రూపాయలు విరాళంగా ఇవ్వడం జరిగిందని, గ్రామ అభివృద్ధి నా ప్రధాన ధ్యేయం అని మీడియా ద్వారా మాట్లాడినారు.

## కనుల పండుగగా శ్రీ రాముల వారి కళ్యాణం



**చింతకాని పెన్ సత్తా మార్చి 27:** జగన్నాధపురం గ్రామంలో సీతా రాముల వారి కళ్యాణం ఉత్సవం వైభవంగా జరిగింది. రామాలయం ఆవరణలో సీత సమేత రాముల వారి కళ్యాణోత్సవం అర్చకులు స్వామివారి కల్యాణోత్సవం గ్రామ పెద్దలు ఘనంగా నిర్వహించడం జరిగింది.

స్వామివారికి పట్టు వస్త్రాలు సమర్పించిన: గుడిపూడి నరసింహారావు & రజిని దంపతులు పట్టు వస్త్రాలు స్వామివారికి సమర్పించారు.

తలంబ్రాలు సమర్పించిన: తోటకూరి అప్పారావు & సీతమ్మ. స్వామివారికి తలంబ్రాలు సమర్పించి. దంపతులు పీటల మీద కూర్చున్నారు.

అందరి బంధువు అయిన శ్రీరాముడి పెళ్లికి ఊరంతా అతిధులే.. శ్రీరామ నవమిన జరిగే శ్రీ సీతారాముల కళ్యాణం వైభవాన్ని అశేష భక్తజనుల కోలాహలం నడుమ సీతారాముల కళ్యాణం జరిగినది.

ఈ వేడుకకు: గ్రామ పెద్దలు. గ్రామ ప్రజలు పాల్గొని కళ్యాణాన్ని తిలకించారు.

## లింగరాజుపల్లి గ్రామంలో ఘనంగా శ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం.





**వలిగొండ మండలం పెన్ సత్తా మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలో ఉన్న లింగరాజుపల్లి గ్రామంలో శ్రీశ్రీశ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా వేద పండితుల సమక్షంలో వేదమంత్రాల ఉచ్చరనాలతో స్వామివారి కళ్యాణం అంగరంగ వైభవంగా గ్రామ ప్రజల సమక్షంలో కమిటీ సభ్యులు మరియు గ్రామ సర్పంచి బొడిగలింగస్వామి గ్రామపంచాయతీ పాలకవర్గం గ్రామ మాజీ సర్పంచులు గ్రామ పెద్దలు అందరూ పాల్గొని ఈ కళ్యాణ మహోత్సవం వైభవంగా నిర్వహించినారు.

స్వామివారికి పట్టు వస్త్రాలు కమిటీ సభ్యులు సమర్పించినారు వచ్చిన భక్తులకు అన్నదానం విరాళ దాతలు గ్రామ పెద్దలు ఏర్పాటు చేసినారు, ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు, సాయంత్రం 6 గంటలకు స్వామివారిని ఊరేగింపు నిర్వహించినారు.

## కంచనపల్లి గ్రామంలో ఘనంగా శ్రీ శ్రీ సీతారామచంద్రస్వామి కళ్యాణ మహోత్సవం.

**వలిగొండ మండలం పెన్ సత్తా మార్చి 27:** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలో ఉన్న కంచన పెల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి ఉపసర్పంచ్ గ్రామపంచాయతీ పాలకవర్గం మరియు మాజీ సర్పంచుల గ్రామ పెద్దల సమక్షంలో ఘనంగా శ్రీ శ్రీ సీతారామచంద్ర స్వామి కళ్యాణ మహోత్సవం వేద పండితుల మంత్రోచ్ఛారణలతో అంగరంగ వైభవంగా సీతారామ కళ్యాణము నిర్వహించినారు స్వామివారికి పట్టు వస్త్రాలు గ్రామ సర్పంచ్ రేసు బుచ్చిరెడ్డి దంపతులు, కుటుంబ సభ్యులు సమర్పించినారు, అన్నదాన కార్యక్రమం వచ్చిన భక్తులకు గ్రామ పెద్దలు విరాళ దాతల సమక్షంలో ఏర్పాటు చేయించినారు ఈ కళ్యాణ మహోత్సవంలో అధిక సంఖ్యలో భక్తులు గ్రామ ప్రజలు పాల్గొని స్వామివారి ఆశీర్వచనాలు పొందినారు.

## రాజకీయ పార్టీలకు అతీతంగా మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడిని విజయవంతం చేయండి

- తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు



**ఖమ్మం : పెన్ సత్తా మార్చి 27:** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ( రిజిస్టర్డ్ ) రాష్ట్ర చైర్మన్ ఓరుగంటి ఆనంద్ పిలుపుమేరకు ఉమ్మడి ఖమ్మం జిల్లా చైర్మన్ పసుపులేటి నాసరయ్య అధ్యక్షతన జరిగిన సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ కె వి కృష్ణారావు పాల్గొని మాట్లాడారు . రాజకీయ పార్టీలకు అతీతంగా తెలంగాణ ఉద్యమ సంఘాలలో పనిచేస్తున్న తెలంగాణ ఉద్యమకారులందరూ పెద్ద ఎత్తున హాజరై మార్చి 30న జరిగే అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరారు . కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు మేనిఫెస్టో లో ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ ల స్కీం లో భాగంగా ఆరోవ గ్యారెంటీగా ప్రతి ఉద్యమకారునికి 250 చదరపు గజాల స్థలం , ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మరియు 25 వేల రూపాయలను పెన్షన్స్ సౌకర్యంగా కలపిస్తామన్నారు . కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత ఉద్యమకారులను పూర్తిగా విస్మరించింది . ఉద్యమకారుల గుర్తింపు కమిటీని వేసి హామీలను నెరవేరుస్తామని చెప్పి మూడు సంవత్సరాలు కావస్తున్నా ఇంకా ఎటువంటి కదలిక లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు . గత 8 సంవత్సరాలుగా తెలంగాణ ఉద్యమ ఫోరం ఉద్యమకారుల సంక్షేమం కోసం సంక్షేమ బోర్డును పదివేల కోట్ల రూపాయలతో ఏర్పాటు చేయాలని ఉద్యమ చేసిందని ఈ సందర్భంగా గుర్తు చేశారు . ఈ కార్యక్రమంలో పగడాల నరేందర్ , లింగన బోయిన సతీష్ , నేలవేల్లి వెంకటేశ్వర రావు , భూక్య శ్రీనివాస్ నాయక్ , మహిళా జిల్లా అధ్యక్షురాలు రెడ్డే బోయిన వరలక్ష్మి , మీగడ రామారావు , కొట్టే ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు .

# ముడి సరుకుల కొరత
# రసాయన, ఉక్కు, వస్త్ర రంగాలు కుదేలు



అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో కొనసాగుతున్న ఉద్రిక్తతలు భారత పారిశ్రామిక రంగాన్ని తీవ్రంగా దెబ్బతీస్తున్నాయి. ముఖ్యంగా హోర్మూజ్ జలసంధి మూసివేత కారణంగా అంతర్జాతీయ సరఫరా గొలుసులో తలెత్తిన ఆటంకాలు స్టీల్, అల్యూమినియం, టెక్స్‌టైల్, రసాయన రంగాలపై ప్రతికూల ప్రభావాన్ని చూపుతున్నాయి. ముడి సరుకుల రవాణా నిలిచిపోవడం, ఎల్‌పిజి, పిఎన్‌జి వంటి గ్యాస్ కొరత ఏర్పడటంతో ఉత్పత్తి వ్యయం పెరగడమే కాకుండా.. కొన్ని పరిశ్రమలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకుంటున్నాయి. యూరప్ నుండి రావాల్సిన ఫ్లాక్స్ వంటి ముడిసరుకు నిలిచిపోవడంతో ప్రముఖ టెక్స్‌టైల్ కంపెనీలు కేవలం నెల రోజులకు సరిపడా నిల్వలతోనే కాలం వెళ్లదీస్తున్నాయి. "బెల్జియం, ఫ్రాన్స్ నుండి రావాల్సిన ముడిసరుకు ఫ్లాక్స్ కంటైనర్లు గత 20 రోజులుగా జెబల్ అలీ పోర్టులో చిక్కుకుపోయాయి. మా వద్ద కేవలం 30 రోజులకు సరిపడా స్టాక్ మాత్రమే ఉంది. మరో 10 రోజుల్లో సరఫరా పునరుద్ధరించకపోతే ఉత్పత్తి నిలిచిపోయే ప్రమాదం ఉంది" అని ఒక ప్రముఖ టెక్స్‌టైల్ బ్రాండ్ ఎగ్జిక్యూటివ్ ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి అనిశ్చితి వల్ల కంపెనీలు తమ ఉత్పత్తి గంటలను తగ్గించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందన్నారు. ఈ యుద్ధం వ్యవసాయ రంగాన్ని ఒత్తిడికి గురి చేయనుందని రసాయన రంగ విశ్లేషకులు అజరు జోషి హెచ్చరించారు. ప్రపంచ సల్ఫర్ సరఫరాలో 35 శాతం పశ్చిమాసియా నుంచే వస్తుందన్నారు.. 'ఈ సరఫరా గొలుసు దెబ్బతినడం వల్ల సల్ఫ్యూరిక్ యాసిడ్ ధరలు ఏడాది కాలంలో 80 శాతం పెరిగాయి. ఇది నేరుగా డిఎపి వంటి ఎరువుల ధరలపై ప్రభావం చూపుతుంది. ఇది కేవలం వస్తువుల ధరల సమస్య మాత్రమే కాదు. దేశ ఆహార భద్రతకే ముప్పు. ఖరీఫ్ సీజన్ ముందు ఈ ధరల పెరుగుదల రైతులకు పెను సవాలుగా మారనుంది.' అని జోషి పేర్కొన్నారు. ఇంధన కొరత కూడా పారిశ్రామిక ఉత్పత్తిని దెబ్బతీస్తోంది. 'తీవ్రమైన ఎల్‌పిజి, పిఎన్‌జి కొరత వల్ల పరిశ్రమలు మూతపడే దిశగా వెళ్తున్నాయి. ప్రభుత్వం వెంటనే జోక్యం చేసుకోకపోతే ఎంఎస్‌ఎంఇ రంగం కుప్పకూలే ప్రమాదం ఉంది" అని అల్యూమినియం ఎక్స్‌ట్రూషన్ మాన్యుఫ్యాక్చరర్స్ అసోసియేషన్ (అలెమా) ప్రతినిధులు ఆందోళన వ్యక్తం చేశారు. ముడి సరుకు కొరతతో గాజు సీసాల ధరలు 20 శాతం, కార్టన్ బాక్సుల ధరలు 100 శాతం పెరగడంతో మద్యం తయారీ పరిశ్రమ

కూడా భారంగా మారిందని బ్రూవర్స్ అసోసియేషన్ (బిఎఐ) తెలిపింది. ఈ సంక్షోభం ఇలాగే కొనసాగితే దీర్ఘకాలంలో సామాన్య వినియోగదారులపై ధరల భారం తప్పదని స్పష్టమవుతోందని పరిశ్రమ వర్గాలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాయి.


# ఇరాన్ గ్యాస్ కొనుగోలు చేసిన ఐఓసీ




పశ్చిమాసియా యుద్ధం నేపథ్యంలో చమురు, ఎల్ఎన్‌జీ, ఎల్‌పీజీ సరఫరాకు ఆటంకాలు ఏర్పడి, ధరలు పెరుగుతున్నందున, గతంలో ఇరాన్‌పై విధించిన ఆంక్షలను అమెరికా తాత్కాలికంగా ఎత్తివేసింది. ఈ నేపథ్యంలోనే మన ప్రభుత్వ రంగ ఇండియన్ ఆయిల్ కార్పొరేషన్ (ఐఓసీ), దాదాపు 8 ఏళ్ల విరామం తర్వాత ఇరాన్ నుంచి గ్యాస్ (ఎల్‌పీజీ)ని కొనుగోలు చేసింది. దాదాపు 43,000 టన్నుల గ్యాస్‌ను బీపీసీఎల్, హెచ్‌పీసీఎల్‌తో ఐఓసీ పంచుకోనుంది. ఇది మన దేశంలో సగం రోజు డిమాండ్‌కు మాత్రమే సరిపోతుంది. సరఫరా అంతరాయాల నేపథ్యంలో, దేశీయంగా ఇళ్లలో వినియోగించే గ్యాస్ సిలిండర్ల బుకింగ్ కాలవ్యవధిని కంపెనీలు పెంచాయి. వాణిజ్య సిలిండర్లు 50% మాత్రమే సరఫరా అవుతున్నాయి. అందువల్ల వీలైనన్ని దేశాల నుంచి గ్యాస్ దిగుమతి చేసుకునేందుకు మనదేశం ప్రయత్నిస్తోంది. డేటా ఇంటెలిజెన్స్ సంస్థ కెప్లర్ ప్రకారం.. ఐఓసీ చివరిసారిగా 2018 జూన్‌లో ఇరాన్ నుంచి ఎల్‌పీజీని కొనుగోలు చేసింది. ప్రస్తుతం కొనుగోలు చేసిన వాటిలో 43,000 టన్నుల బ్యూటెన్, ప్రొపేన్ ఉన్నాయి. సీ బర్డ్ అనే ఎల్‌పీజీ వాహక నౌక ఇరాన్ నుంచి ఈ సరకును తీసుకుని మంగళూరు పోర్టుకు చేరుకోనుంది. గ్రీన్ ఆశా, గ్రీన్ శాన్వి నౌకల సురక్షిత ప్రయాణం కోసం చర్చలు జరుగుతున్నాయి. మన దేశ ఎల్‌పీజీ అవసరాల్లో మూడింట రెండొంతులు దిగుమతులే తీరుస్తున్నాయి. ఇందులో 90% పశ్చిమాసియా, హర్మూజ్ జలసంధి ద్వారానే వస్తుంది. యుద్ధం వల్ల ఈ మార్గంలో ఏర్పడుతున్న అవాంతరాల వల్లే దేశీయంగా కొరత ఏర్పడింది.

# ఇన్ఫోసిస్ చేతికి ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీ, స్ట్రాటస్

అమెరికా కేంద్రంగా కార్యకలాపాలు సాగించే హెల్త్‌కేర్ డిజిటల్ ట్రాన్స్‌ఫర్మేషన్ కంపెనీ ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీ, ఇన్సూరెన్స్ కన్సల్టింగ్ టెక్నాలజీ కంపెనీ స్ట్రాటస్‌లను సుమారు రూ.5,260 కోట్లతో కొనుగోలు చేయనున్నట్లు ఇన్ఫోసిస్ ప్రకటించింది. ఆప్టిమమ్ హెల్త్‌కేర్ ఐటీని 465 మిలియన్ డాలర్ల (సుమారు రూ.4,370 కోట్ల)తో ఇన్ఫోసిస్ కొనుగోలు చేయనుంది. ఇందులో ముందస్తు చెల్లింపులు, ఎర్నౌట్‌లు కలిపి ఉంటాయి. యాజమాన్య ప్రోత్సాహకాలు, నిలుపుదల బోనస్‌లు మినహాయిస్తారు. షరతులు పూర్తయిన తర్వాత, ఈ కొనుగోలు 2027 ఆర్థిక సంవత్సరం మొదటి త్రైమాసికంలో పూర్తికావచ్చని అంచనా. ప్రోపర్టీ అండ్ క్యాజువాల్టీ (పి అండ్ సి) టెక్నాలజీ సొల్యూషన్స్ సేవల సంస్థ స్ట్రాటస్‌ను 95 మిలియన్ డాలర్ల (సుమారు రూ.890 కోట్ల) నగదు చెల్లింపుతో కొనుగోలు చేసేందుకు ఇన్ఫోసిస్ కచ్చితమైన ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఇందులో ముందస్తు చెల్లింపులు, ఎర్నౌట్‌లు కలిసి ఉంటాయి. యాజమాన్య ప్రోత్సాహకాలు, నిలుపుదల బోనస్‌లు మినహాయిస్తారు.




# చర్చలు అంటూనే దాడులు




ఇరాన్‌తో చర్చలు జరుగుతున్నాయని, ఐదు రోజులపాటు దాడులను వాయిదా వేస్తున్నామంటూ ట్రంప్ చేసిన ప్రకటన కుట్రపూరితమని తెలిపోయింది. ఆ ప్రకటన అనంతరం కూడా ఇరాన్‌పై దాడులు కొనసాగాయి. ఇజ్రాయిల్ జరిపిన దాడుల్లో గురువారం ఆ దేశ నేవీ చీఫ్ అలీరేజా మృతి చెందారు. ఇరాన్ సెంట్రల్ సిటీ ఇష్ఫాన్ సహా ఇరాన్ వ్యాప్తంగా విస్తృతంగా దాడులు జరిపినట్లు ఇజ్రాయిల్ మిలటరీ ప్రకటించింది. అనేక ప్రాంతాల్లో ఇరాన్ మౌలిక వసతులను లక్ష్యంగా చేసుకుని దాడులు జరిపినట్లు మిలటరీ ప్రకటన వెలువడింది. మరోవైపు అంతర్జాతీయంగా చమురు రవాణాకు అత్యంత కీలకమైనదిగా భావించే హోర్మూజ్ జలసంధి మార్గంలో సాగే నౌకలకు టోల్ ఫీజు విధించే అంశంపై ఇరాన్ పార్లమెంట్ కసరత్తు చేస్తోంది. ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ కార్ప్స్‌కి అత్యంత సన్నిహితమైన ది ఫార్స్, తస్నిమ్ వార్తా సంస్థలు ఈ మేరకు కథనాలు ఇచ్చాయి. "ఇరాన్ సార్వభౌమాధికారాన్ని, నియంత్రణను, పర్యవేక్షణను అధికారికంగా ప్రకటించేందుకు ఒక ప్రణాళికను అనుసరించాలని ఇరాన్ పార్లమెంట్ భావిస్తోంది. అదే సమయంలో ఫీజు వసూలు చేయడం ద్వారా కొంతమేరా ఆదాయం కూడా సృష్టించుకోవాలని యోచిస్తోంది." అని పార్లమెంట్ సభ్యుడు మహ్మద్‌రెజా కొచిని ఉటంకిస్తూ ఈ వార్తా సంస్థలు తెలిపాయి. "ఇది చాలా సర్వసాధారణం, ఇతర కారిడార్ల గుండా సాగేటపుడు చెల్లించే రవాణా ఫీజు మాదిరిగానే ఇక్కడ కూడా చెల్లించాల్సి వుంటుంది. హోర్మూజ్ జలసంధి కూడా ఒక కారిడారే." అని ఆ ఎంపి వ్యాఖ్యానించారు. ఆ మార్గానికి భద్రతను మేం కల్పిస్తున్నపుడు నౌకలు, చమురు ట్యాంకర్లు అటువంటి ఫీజులు చెల్లించడం కూడా సాధారణమేనని ఆయన వ్యాఖ్యానించారు.

# యుద్ధం ఆపాలి : ఆంటోనియో



పశ్చిమాసియాలో తీవ్రమవుతున్న యుద్ధంపై ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెర్రెస్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. గురువారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ.. 'ప్రస్తుతం పరిస్థితి అదుపు తప్పింది. తీవ్ర పరిణామాలతో కూడిన యుద్ధానికి దారితీసే అంచున ఉంచి' అని ఆయన హెచ్చరించారు. కాగా, ఈ యుద్ధంపై ఆయన 'పశ్చిమాసియాలో యుద్ధం ప్రారంభమైన కొన్ని గంటలకే, ఈ పోరాటం ఎవరూ నియంత్రించలేరని గొలుసుకట్టు పరిణామాలకు దారితీసే ప్రమాదం ఉందని నేను హెచ్చరించాను. నేను అంచనా వేసినట్టే.. ఇప్పటికీ మూడు వారాలు గడిచినా యుద్ధం ఆగలేదు. అదుపు తప్పింది. ఈ సంఘర్షణ ఇంత తీవ్రరూపం దాలుస్తుందని నాయకులు సైతం ఊహించలేదు. ఈ అపారమైన హింస కేవలం మానవుల్ని బాధించడమే కాకుండా.. ప్రపంచ ఆర్థిక వ్యవస్థను సైతం కుదిపేస్తోంది' అని ఆయన అన్నారు. ఈ సమయంలో దౌత్యపరమైన జోక్యం ఆవశ్యకతను ఆయన పునరుద్ఘాటించారు. హింసను పెంచడం ఆపాలని సంబంధిత పక్షాలన్నింటినీ ఆయన కోరారు. ఈ యుద్ధం వల్ల మానవుల బాధలు తీవ్రతరమయ్యాయి. పౌర మరణాలు పెరుగుతున్నప్పుడు, ప్రపంచ ఆర్థిక ప్రభావం అంతకంతకూ వినాశకరంగా మారుతున్నప్పుడు ఈ యుద్ధాన్ని ముగించడానికి ఇదే సరైన సమయం అని ఆయన నొక్కి చెప్పారు.

## నయారా ఎనర్జీ పెట్రో మంట





దేశంలోనే అతిపెద్ద ప్రయివే టురంగ పెట్రోల్ ఇంధన రిటైలర్ నయారా ఎనర్జీ వాహనదారులకు గట్టి షాక్ ఇచ్చింది. గురువారం నుంచి ఇంధన ధరలను పెంచుతూ నిర్ణయం తీసుకుంది. లీటరు పెట్రోల్‌పై రూ.5, డీజిల్ లీటరుకు రూ.3 మేర పెంచుతున్నట్లు ప్రకటించింది. పశ్చిమాసియాలో యుద్ధం కారణం గా అంతర్జాతీయ మార్కెట్‌లో ముడిచమురు ధరలు పెరగడంతో ఆ భారాన్ని వినియోగదారులపైకి మళ్లించాలని నిర్ణయించినట్లు ఆ సంస్థ పేర్కొంది. ఈ ధరల పెంపు స్థానిక పన్నులు ఆధారంగా రాష్ట్రాల వారీగా మారుతూ ఉంటుంది. కొన్నిచోట్ల పెట్రోల్ ధర రూ.5.30 వరకు పెరిగే అవకాశం ఉంది. రష్యాకు చెందిన రాస్‌నెఫ్ట్‌కు చెందిన నయారా ఎనర్జీ భారత్‌లో 6,967 పెట్రోల్ పంపులను కలిగి ఉంది. ఫిబ్రవరి 28న ఇరాన్‌పై దాడులు ప్రారంభమైనప్పటి నుండి అంతర్జాతీయ చమురు ధరలు సుమారు 50 శాతం పెరిగాయి. ప్రభుత్వరంగ చమురు సంస్థలు ప్రీమియం పెట్రోల్‌పై లీటర్‌కు రూ.2.30 మేర పెంచగా.. ఇతర ఇంధన ధరలను స్థిరంగా ఉంచాయి.

## ప్రయివేటు బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు..




భారత ప్రయివేటు రంగ బ్యాంక్‌ల్లో అంతర్గత కల్లోలాలు పెరుగుతోన్నాయి. గతంలో మొండి బాకీలతో ఇబ్బందులు పడగా.. ఇప్పుడు పాలనపరమైన లోపాలు, నాయకత్వ పద్ధతులతపై కలహాలు చోటు చేసుకుంటున్నాయి. తాజాగా హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్‌టైం ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా బ్యాంకింగ్ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారి తీసింది. ఇంతకంటే ముందు ఐడిఎఫ్‌సి ఫస్ట్ బ్యాంక్‌లో జరిగిన రూ.590 కోట్ల ప్రభుత్వ నిధుల మళ్లింపు ఉదంతం, కోటక్ మహీంద్రా బ్యాంక్‌లో మున్సిపల్ కార్పొరేషన్ నిధుల గందరగోళం, ఇండస్‌ఇండ్ బ్యాంక్‌లో అకౌంటింగ్ లోపాలు ప్రయివేటు బ్యాంకింగ్ వ్యవస్థలోని నిర్వహణ వైఫల్యాలను ఎత్తిచూపుతున్నాయి. గతంలో ఎస్ బ్యాంక్ ఎదుర్కొన్న పాలనా పరమైన సంక్షోభాన్ని ఇవి మళ్లీ గుర్తు చేస్తున్నాయి. ఇటీవల ప్రయివేటు బ్యాంక్‌ల్లో నెలకొన్న గందరగోళంతో నిఫ్టీ బ్యాంక్ ఇండెక్స్ గత మూడు నెలల్లో సుమారు 9.88 శాతం పడిపోయింది. ప్రయివేటు రంగ విత్త దిగ్గజం హెచ్‌డిఎఫ్‌సి సూచీ ఏకంగా 21 శాతం క్షీణించింది. హెచ్‌డిఎఫ్‌సి బ్యాంక్ పార్ట్ టైమ్ ఛైర్మన్ అతన్ చక్రవర్తి ఆకస్మిక రాజీనామా ఆ బ్యాంక్ గవర్నెన్స్‌పై ఇన్వెస్టర్లలో తీవ్ర ఆందోళన కలిగించింది. బ్యాంకులోని కొన్ని పద్ధతులు తన నైతిక విలువలకు అనుగుణంగా లేవని ఆయన పేర్కొనడం చర్చనీయాంశమైంది. దీనికి తోడు క్రెడిట్ సూయిస్ బాండ్ల అమ్మకంలో అవకతవకలకు పాల్పడ్డారనే ఆరోపణలతో కొంతమంది సీనియర్ ఎగ్జిక్యూటివ్‌లను బ్యాంకు తొలగించింది. ఈ పరిణామాల వల్ల కేవలం వారం రోజుల్లోనే బ్యాంకు మార్కెట్ విలువ రూ.87,000 కోట్లు ఆవిరయ్యింది. ఈ విషయంలో ఆర్‌బిఐ క్లీన్ చిట్ ఇచ్చినప్పటికీ ఇన్వెస్టర్లు మాత్రం బ్యాంకు అంతర్గత క్రమశిక్షణపై అనుమానం వ్యక్తం చేస్తున్నారు.

## మెటాలో 700 ఉద్యోగులపై వేటు




ఫేస్‌బుక్ మాతృ సంస్థ మెటా తన రియాలిటీ ల్యాబ్స్, సేల్స్, ఫేస్‌బుక్ విభాగాల్లోని 700 మంది ఉద్యోగులను తొలగించింది. అయితే ఈ వేటు ప్రకటనకు ముందే టాప్ ఎగ్జిక్యూటివ్‌ల కోసం రూ.8,600 కోట్ల భారీ స్టాక్ ఆప్షన్ ప్రోగ్రామ్‌ను ప్రకటించడం ఇప్పుడు టెక్ పరిశ్రమలో తీవ్ర చర్చకు దారితీసింది. ఎఐ రంగంలో పెట్టుబడులు పెంచుతున్న క్రమంలో ఈ ఏడాది సుమారు 16,000 మందిని తొలగించాలని మెటా భావిస్తోంది. మరోవైపు అత్యున్నత నైపుణ్యాలు కలిగిన కీలక అధికారులు సంస్థను వీడకుండా ఉండేందుకే వచ్చే ఐదేళ్లలో దాదాపు 921 మిలియన్ డాలర్ల (రూ.8600 కోట్లు) మేర అదనపు వేతన పరిహారాన్ని కల్పించేలా ఈ ప్యాకేజీని రూపొందించింది. సామాన్య ఉద్యోగులపై వేటు వేస్తూ, అగ్రశ్రేణి అధికారులకు వేల కోట్ల నజరానా ప్రకటించడంపై సాధారణ టెక్ ఉద్యోగుల్లో తీవ్ర ఆగ్రహం వ్యక్తం అవుతోంది.

## డాలర్‌కు ప్రత్యామ్నాయాలపై చమురు కంపెనీల దృష్టి

అమెరికా సామ్రాజ్యవాదంతో పశ్చిమాసియాలో చోటు చేసుకుంటున్న పరిణామాల నేపథ్యంలో డాలర్‌పై ఆధారపడటాన్ని తగ్గించుకోవాలని భారత చమురు కంపెనీలు భావిస్తున్నాయి. ఈ క్రమంలోనే రష్యా చమురు కొనుగోళ్లను ప్రత్యామ్నాయ కరెన్సీలలో చెల్లింపులను పెంచుతున్నాయని ఈ వ్యవహారంతో సంబంధం ఉన్న వ్యక్తులు తెలిపారని బ్లూమ్‌బర్గ్ ఓ కథనంలో వెల్లడించింది. రష్యా విక్రేతలు కలిగి ఉన్న ఓ ప్రత్యేక విదేశీ బ్యాంకు ఖాతాలలో రూపాయలను డిపాజిట్ చేయడం ద్వారా ఈ లావాదేవీలు జరుగుతున్నాయి. ఆ తర్వాత ఆ నిధులు యూఏఈ దిర్హామ్ లేదా లేదా చైనా యువాన్‌లలోకి మార్చబడుతున్నాయి.

# ఎడిటోరియల్

## సమరమా.. సామరస్యమా?

పశ్చిమాసియాలో యుద్ధమేఘాలు కమ్ముకున్న వేళ, ప్రపంచమంతా ఒక్కటే ప్రశ్న.. శాంతి నెలకొంటుందా లేక మహా సంగ్రామం మొదలవుతుందా. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ప్రకటించిన ఐదు రోజుల గడువు శుక్రవారంతో (మార్చి 26) ముగుస్తుండటంతో.. ఒమన్ వేదికగా జరిగిన రహస్య చర్చలపై సర్వత్రా ఉత్కంఠ నెలకొంది. అసలు ఒమన్ లో ఏం జరిగింది కొందరు అలాంటి సమావేశమే జరగలేదని చెప్తున్నా.. జరుగుతున్న ఒక్కో పరిణామం, ఆధారాలు చూస్తే సమావేశం జరిగినట్టు స్పష్టంగా తెలుస్తున్నది. మరి ఆ సమావేశంలో ఏ విషయాలు చర్చకు వచ్చాయి అసలు ఆ సమావేశంలో పాల్గొన్న నేతలు ఎవరు ఒకవేళ యుద్ధ విరామం సానుకూల ఫలితాలు ఇస్తే సరేసరి.. లేదంటే ప్రపంచం మొత్తం తల్లకిందులు అయ్యే ప్రమాదంఉన్నది. ముందుగా ఆ సమావేశంలో ఏం జరిగిందో చూద్దాం.. ఒమన్ రాజధాని మస్కట్ అంతర్జాతీయ ఎయిర్ పోర్ట్‌కి అమెరికా ప్రత్యేక ప్రతినిధి స్టీవ్ విట్కాఫ్, అధ్యక్షుడు ట్రంప్ సలహాదారు జారెడ్ కుష్నర్ 20వ తేదీన చేరుకున్నారు. విట్కాఫ్ సాధారణంగా ఏ విదేశీ ప్రయాణం చేసినా తన సొంత విమానాన్నే వాడుతుంటారు. ఒమన్‌కి కూడా ఆయన ఆ విమానాన్నే వాడారు. ఈ వివరాలను అంతర్జాతీయ విమానాలను ట్రాకింగ్ చేసే ఓపెన్ సోర్స్ ఇంటెలిజెన్స్ అనే సంస్థ ఫ్లైట్ నంబర్‌తో సహా వెల్లడించింది. వీళ్లిద్దరూ అదేరోజు సాయంత్రం ఒమన్ విదేశాంగ మంత్రి బదర్ అల్బుసైదీతో భేటీ అయ్యారు. ఇరాన్ ప్రతిపాదిస్తున్న ప్రతిపాదనలపై ప్రాథమిక చర్చలు జరిపారు. ఆ మరునాడే అంటే 21వ తేదీన ఒమన్‌కు చెందిన అధికారిక గల్ఫ్ స్ట్రీమ్ అనే విమానంలో ఇరాన్ ప్రతినిధులు మస్కట్ చేరుకున్నారు. ఆ రోజు 10 గంటలనుంచి 22వ తేదీ రాత్రి 7గంటల వరకు ఇరాన్ ప్రతినిధులతో పరోక్ష చర్చలు జరిగాయి. అయితే ఇరాన్, అమెరికా ప్రతినిధులు ఒకే గదిలో కూర్చుని సమావేశం కాకుండా.. వేర్వేరు గదుల్లో కూర్చుని ఉండగా.. ఒమన్ ప్రతినిధులు ఇరు దేశాల నేతలకు మధ్య షటిల్ రాయబారం నడిపారు. ఈ చర్చల్లో ఇరాన్ మజ్లిస్ (పార్లమెంట్) స్పీకర్ గాలిబాఫ్ సన్నిహితుడు ఇరాన్ అణు చర్చల ప్రతినిధి అలీ బఘేరి కని సహా ఇతర ప్రతినిధులు పాల్గొన్నారు. ఈ చర్చలపై రాయిటర్స్, అల్ జజీరా, ఏపీ వంటి అంతర్జాతీయ మీడియా సంస్థలు కథనాలు కూడా ఇచ్చాయి. ఇజ్రాయెల్ మీడియా కూడా స్పీకర్ గాలిబాఫ్, విదేశాంగ మంత్రి అరాగ్చీని దాడుల నుంచి తాత్కాలిక రక్షణ కల్పించినట్లు వెల్లడించింది. ఈ చర్చల్లో అమెరికా పదిహేను డిమాండ్లు ప్రతిపాదించగా.. అందులో ప్రధానమైనవి ఇలా ఉన్నాయి.. 1. ఇరాన్ తన సైనిక, అణు సామర్థ్యాన్ని తగ్గించుకోవాలి. 2. 60% శుద్ధి చేసిన యురేనియం నిల్వలను అప్పగించాలి. 3. హోర్ముజ్ జలసంధిని మూసివేయబోమని హామీ ఇవ్వాలి. 4. సుదూర శ్రేణి క్షిపణి పరీక్షలను తక్షణమే నిలిపివేయాలి. 5. లెబనాన్ (హిజ్బుల్లా), యెమెన్ (హౌతీలు) వంటి గ్రూపులకు సైనిక సాయాన్ని ఆపాలి. ఇరాన్ ఈ చర్చల్లో నాలుగు కీలక షరతులు ముందుకు తెచ్చింది. 1. తమ దేశ చమురును ప్రపంచ మార్కెట్లో స్వేచ్ఛగా అమ్ముకోవడానికి అనుమతించాలి, అమెరికా ఆంక్షలను ఎత్తివేయాలి. 2. పవర్ ప్లాంట్లు, అణు కేంద్రాలతోపాటు సైనిక స్థావరాలపై అమెరికా, ఇజ్రాయెల్ దాడులు చేయబోమని గ్యారెంటీ ఇవ్వాలి. 3. అగ్రనేతలను (సుప్రీం లీడర్ ముజ్తబా ఖమేనీ వంటి వారిని) టార్గెట్ చేసే 'రెజీమ్ చేంజ్' కుట్రలను ఆపాలి. 4. విదేశీ బ్యాంకుల్లో నిలిచిపోయిన నిధులను వెంటనే విడుదల చేయాలి. ఇలా ఎవరి డిమాండ్లు వారు ప్రతిపాదించినా.. 'ఎవరు ముందు తగ్గాలి' అన్న పాయింట్ వద్ద చర్చలు ప్రస్తుతానికి ముగిశాయి. విట్కాఫ్, కుష్నర్ మధ్యవర్తిత్వానికి ఇరాన్ నేతలు సుముఖంగా లేరు.. అమెరికా ఉపాధ్యక్షుడు జేడీ వాన్స్ తో చర్చలను మాత్రమే అంగీకరిస్తామని చెప్పినట్లు తెలుస్తున్నది. 26 తర్వాత ఎప్పుడైనా పాకిస్తాన్‌లోని ఇస్లామాబాద్‌లో వాన్స్, ఇరాన్ నేతలకు మధ్య చర్చలు జరుగనున్నాయి. ఇప్పటికే అధ్యక్షుడు ట్రంప్ సైతం వాన్స్, రూబియోలను మధ్యవర్తులుగా ప్రకటించిన సంగతి తెలిసిందే.


ఒకవేళ శుక్రవారం (26వ తేదీ) నాటికి చర్చలు కొలిక్కి రాకపోతే, యుద్ధం మరింత ముదిరే అవకాశాలు లేకపోలేదు. ఈ క్రమంలో రెండు దేశాలు ఇప్పటికే తమ టార్గెట్లను సిద్ధం చేసుకున్నాయి. చర్చలు విఫలమైతే అమెరికా ఇరాన్ లోని ప్రధాన చమురు ఎగుమతి కేంద్రం ఖార్గ్ ఐల్యాండ్ ను టార్గెట్ చేసే అవకాశం ఉన్నది. ఇరాన్ సైతం ప్లాన్ బీలో ఉన్నది. చర్చలు విఫలమైన మరుక్షణం అమెరికా, ఇజ్రాయెల్ దాడులకు భీకరమైన ప్రతిదాడులు చేసేందుకు రెడీ అవుతున్నది. అమెరికా సన్నిహిత దేశమైన యూఏఈని ప్రధానంగా టార్గెట్ చేసే అవకాశం ఉన్నది. దీంతోపాటు గల్ఫ్ దేశాలకు అత్యంత ముఖ్యమైన డీశాలినేషన్ (సముద్రనీటిని తాగునీరుగా మార్చేవి) ప్లాంట్లను దెబ్బతీసేందుకు అవకాశం ఉన్నది. చర్చలు విఫలమైతే ఇరాన్ నష్టపోయేదానికంటే వందరెట్లు ప్రపంచదేశాలు నష్టపోనున్నాయి. ఇప్పటికే 100డాలర్లకుపైన ఉన్న చమురు ధరలు హోర్ముజ్ జలసంధిపై ఇరాన్ పట్టు బిగిస్తే 150డాలర్లు దాటే ప్రమాదం ఉన్నది. అదే జరిగితే భారత్ లో లీటర్ పెట్రోల్ రూ.150నుంచి రూ.200వరకు వెళ్లవచ్చు. ఇది భారత్ ఆర్థిక వ్యవస్థను కుప్పకూల్చే ప్రమాదం ఉన్నది. ఇప్పటికీ మన దేశం ప్రత్యామ్నాయ ఇంధనాల వినియోగంలో అతి తక్కువ స్థాయిలో ఉండటం కూడా దీనికి ఒక కారణం. మొత్తానికి ఒక యుద్ధం మొత్తం ప్రపంచాన్ని తలకిందులు చేయబోతున్నది. అంతర్జాతీయ సంక్షోభానికి అమెరికా, ఇజ్రాయెల్ బాధ్యులుగా మిగలనున్నాయి.

# ఎండల్లో చలచల్లగా ఉంచే డ్రింక్స్



వేసవి తాపం నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే కాలానుగుణ పండ్లు, ఆకుకూరలను తింటారు. అంతేకాకుండా కొన్ని పానీయాలను తీసుకోవడం ద్వారా కూడా వేసవి అలసటను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వేసవిలో తీవ్రమైన వేడి కారణంగా డీహైడ్రేషన్, అలసట, నీరసం, ఒళ్ళు నొప్పులు, వడదెబ్బ, జీర్ణ సమస్యలతో సహా అనేక ఆరోగ్య సమస్యలు తలెత్తుతాయి. అందువల్ల ఈ సమయంలో ప్రతి ఒక్కరూ తమ ఆరోగ్యం పట్ల అదనపు శ్రద్ధ వహించాలి. కాబట్టి ఈ సమస్యల నుంచి శరీరాన్ని కాపాడుకోవడానికి చాలా మంది నీటి శాతం ఎక్కువగా ఉండే కాలానుగుణ పండ్లు, ఆకుకూరలను తింటారు. అంతేకాకుండా కొన్ని పానీయాలను తీసుకోవడం ద్వారా కూడా వేసవి అలసటను కూడా తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. వేసవిలో దాహాన్ని తీర్చడానికి నిమ్మ షర్బత్ ఒక మంచి మార్గం. దీనిలోని విటమిన్ సి, ఎలక్ట్రోలైట్లు తక్షణ శక్తిని అందించడంలో సహాయపడతాయి. అంతేకాకుండా పచ్చి మామిడితో చేసిన ఆమ్ పన్నాను కూడా తీసుకోవచ్చు. ఇందులో విటమిన్ ఎ, విటమిన్ సి, ఫైబర్ పుష్కలంగా ఉంటాయి. ఇవి శరీరాన్ని చల్లబరచడమే కాకుండా వడదెబ్బ నుంచి రక్షించడంలో కూడా సహాయపడతాయి. వేసవిలో శరీరాన్ని చల్లబరచడానికి పుదీనా, దోసకాయతో చేసిన పానీయం తాగడం ఉత్తమం. ఈ రెండింటిలోనూ నీటి శాతం ఎక్కువగా ఉంటుంది. ఇది శరీరాన్ని ఎక్కువ సేపు హైడ్రేటెడ్‌గా ఉంచడానికి సహాయపడుతుంది. ఇది శరీరానికి పోషణను అందించడమే కాకుండా వేడి నుంచి ఉపశమనాన్ని కూడా ఇస్తుంది. ఇందులో పొటాషియం, మెగ్నీషియం, యాంటీఆక్సిడెంట్లు వంటి అనేక ముఖ్యమైన మూలకాలు ఉంటాయి. ఇవి శరీరంలో ఎలక్ట్రోలైట్ సమతుల్యతను కాపాడటానికి సహాయపడతాయి. కాబట్టి వేసవిలో రోజుకు ఒకసారి కొబ్బరి నీళ్ళు తాగడం వల్ల శక్తి స్థాయిలను కాపాడుకోవడానికి సహాయపడుతుంది. వేసవి కాలంలో అత్యంత ప్రజాదరణ పొందిన పానీయాలలో చెరకు రసం ఒకటి. ఇందులో గ్లూకోజ్, కాల్షియం, మెగ్నీషియం, ఐరన్ వంటి అనేక ముఖ్యమైన ఖనిజాలు ఉంటాయి. ఇవి శరీరానికి తక్షణ శక్తిని అందిస్తాయి. ఈ వేసవిలో మజ్జిగ తాగడం కూడా చాలా మంచిది. ఇది కడుపుకు చల్లదనాన్ని, తాజాదనాన్ని ఇస్తుంది. మజ్జిగ శరీరాన్ని చల్లబరచి, జీర్ణక్రియను మెరుగుపరుస్తుంది. ఎసిడిటీ నుంచి ఉపశమనం కలిగిస్తుంది. వేసవిలో అత్యంత ముఖ్యమైన విషయం పుష్కలంగా నీళ్లు తాగడం మంచిది. ఆరోగ్యంగా ఉన్న వ్యక్తి ప్రతిరోజూ సుమారు రెండున్నర నుంచి మూడు లీటర్ల నీళ్లు తాగాలి. శారీరక శ్రమ చేసేవారు ఇంకా ఎక్కువ నీళ్లు తాగాల్సి ఉంటుంది.

# సింపుల్ ట్రిక్స్‌తో చేదుగా ఉందో లేదో కనిపెట్టేయండి



కీరా దోసకాయలో ఉండే 'కుకుర్బిటాసిన్' అనే సహజ పదార్థం వల్ల అది చేదుగా మారుతుంది. మొక్కకు సరైన నీరు అందకపోయినా లేదా అధిక ఎండ తగిలినా ఈ పదార్థం పెరుగుతుంది. కొంచెం జాగ్రత్త వహిస్తే ఈ కింద చెప్పిన చిట్కాలతో తాజాగా, తియ్యగా ఉండే కీరాను మీరే గుర్తించవచ్చు. వేసవి కాలంలో శరీరాన్ని చల్లబరిచే అద్భుతమైన ఆహారం కీరా దోసకాయ. నీటి శాతం ఎక్కువగా ఉండటం వల్ల ఇది మనల్ని హైడ్రేటెడ్‌గా ఉంచుతుంది. అయితే, మార్కెట్ నుండి తెచ్చిన కీరా ఒక్కోసారి చేదుగా ఉండి మూడ్‌ని పాడు చేస్తుంది. పైన బాగానే కనిపించినా లోపల చేదుగా ఉండటానికి కారణం ఏమిటి? చేదు లేని కీరాను ఎలా ఎంచుకోవాలి కీరా కొనేటప్పుడు రంగు చాలా ముఖ్యం. ముదురు ఆకుపచ్చ రంగులో ఉండి, కాంతివంతంగా మెరుస్తున్న కీరాలు ఎప్పుడూ ఫ్రెష్‌గా ఉంటాయి. ఒకవేళ కీరా పసుపు రంగులోకి మారిపోయి కనిపిస్తే అది ఎక్కువగా పండిపోయిందని అర్థం. అలాంటి కీరాలు దాదాపు చేదుగానే ఉంటాయి.దచాలామంది పెద్దగా ఉన్న కీరా దోసకాయలను చూసి ఆకర్షితులవుతారు. కానీ, అతి పెద్ద కీరాల్లో గింజలు ఎక్కువగా ఉండి, రుచి తక్కువగా ఉంటుంది. అలాగని మరీ చిన్నవి కూడా అంత బాగుండవు. ఎప్పుడూ మధ్యస్థ సైజ్ కీరాలనే ఎంచుకోండి. ఇవి తినడానికి రుచిగా, గింజలు తక్కువగా ఉంటాయి.కీరా దోసకాయను చేతితో పట్టుకుని ఒకసారి నొక్కి చూడండి. మంచి కీరా ఎప్పుడూ గట్టిగా ఉంటుంది. మీరు నొక్కినప్పుడు అది మృదువుగా లేదా సాఫ్ట్‌గా అనిపిస్తే అది నిల్వ ఉన్నదని అర్థం. లోపల పాడైపోయి ఉండటం లేదా చేదుగా ఉండే అవకాశం ఇలాంటి వాటికి ఎక్కువగా ఉంటుంది. నూటిగా, స్మూత్‌గా ఉన్న కీరాలు రుచిగా ఉంటాయి. వంకరగా, అసమానంగా ఉన్న కీరాలు సరిగ్గా పెరగలేదని, అందువల్ల అవి చేదుగా ఉండొచ్చని గుర్తుంచుకోండి. అలాగే మరీ బరువుగా అనిపించే కీరాల్లో గింజలు నిండిపోయి ఉంటాయి. తేలికగా, ఫ్రెష్‌గా అనిపించే కీరాలే మేలు. కీరా దోసకాయ కొనేటప్పుడు ఈ చిన్నపాటి జాగ్రత్తలు పాటిస్తే మీ డబ్బు వృథా కాదు. ఆకుపచ్చగా ఉండాలి, మధ్యస్థ సైజులో ఉండాలి, గట్టిగా ఉండాలి.. ఈ మూడు సూత్రాలు పాటిస్తే మీరు తియ్యని కీరాను ఆస్వాదించవచ్చు.

# ఇమ్యూనిటీ అమాంతం పెరిగిపోవాలా?

భారతీయ వంటింట్లో వెల్లుల్లి లేని వంటకాన్ని ఊహించలేము. కానీ దీన్ని కేవలం రుచి కోసమే కాకుండా, పరగడుపున ఒక ఔషధంగా తీసుకోవడం వల్ల కలిగే ప్రయోజనాలు అమోఘం. ముఖ్యంగా వెల్లుల్లిని పచ్చిగా తిన్నప్పుడు విడుదలయ్యే 'అల్లిసిన్' అనే సమ్మేళనం మీ శరీరానికి రక్షణ కవచంలా పనిచేస్తుంది. చాలామంది వెల్లుల్లిని కూరల్లో వేసి ఉడికిస్తారు, కానీ అలా చేయడం వల్ల దానిలోని ఔషధ గుణాలు సగానికి పైగా నశిస్తాయి. మరి వెల్లుల్లి పూర్తి ప్రయోజనం మీకు అందాలంటే దాన్ని ఎలా సిద్ధం చేయాలి? ఖాళీ కడుపుతో తిన్నప్పుడు అది గుండెకు, లివర్ కు మెదడుకు ఎలా మేలు చేస్తుంది? ఎవరెవరు దీనికి దూరంగా ఉండాలి. లివర్ డిటాక్స్ (ఒతిలవతీ ఆవబినీలీ): వెల్లుల్లి లివర్ ఎంజైములను ఉత్తేజితం చేస్తుంది. ఇది శరీరంలోని విషతుల్యాలను మరియు భార లోహాలను బయటకు పంపి, రక్తాన్ని శుద్ధి చేస్తుంది.గుండె ఆరోగ్యం: క్రమం తప్పకుండా పచ్చి వెల్లుల్లి తినడం వల్ల రక్తపోటు (ఃఖ) తగ్గుతుంది చెడు కొలెస్ట్రాల్ అదుపులో ఉంటుంది. దీనివల్ల గుండె రక్తనాళాల్లో పూడికలు ఏర్పడవు.రోగనిరోధక శక్తి : ఇందులోని యాంటీ బ్యాక్టీరియల్ మరియు యాంటీ వైరల్ గుణాలు జలుబు, ఫ్లూ వంటి సాధారణ ఇన్ఫెక్షన్ల నుండి మిమ్మల్ని కాపాడతాయి.



జీర్ణక్రియ మెరుగు: పరగడుపున వెల్లుల్లి తీసుకోవడం వల్ల జీర్ణ ఎంజైములు ప్రేరేపించబడతాయి. ఇది గ్యాస్, ఉబ్బరం మలబద్ధకం వంటి సమస్యలను తగ్గిస్తుంది.మెదడు పనితీరు: వెల్లుల్లిలోని యాంటీ ఆక్సిడెంట్లు మెదడు కణాల క్షీణతను అడ్డుకుంటాయి, దీనివల్ల అల్జీమర్స్ వంటి వ్యాధుల ముప్పు తగ్గుతుంది. క్రష్ చేసి 10 నిమిషాలు ఆగండి: వెల్లుల్లిని నలిపినప్పుడు లేదా కోసినప్పుడు గాలి తగిలి 'అల్లిసిన్' అనే రసాయనం తయారవుతుంది. కాబట్టి క్రష్ చేసిన 10 నిమిషాల తర్వాతే తినండి. పరగడుపున ఉత్తమం: ఉదయాన్నే ఖాళీ కడుపుతో తీసుకుంటే అల్లిసిన్ రక్తంలోకి త్వరగా శోషించబడుతుంది.సిడిటీ బాధితులు: అసిడిటీ, గ్యాస్ట్రిక్ లేదా కడుపులో మంట ఉన్నవారు పరగడుపున తింటే సమస్య పెరగవచ్చు.బ్లడ్ థిన్నర్స్: సర్జరీ కాబోయే వారు లేదా రక్తాన్ని పలచబరిచే మందులు వాడుతున్న వారు వెల్లుల్లి విషయంలో జాగ్రత్తగా ఉండాలి.చిన్న చిట్కా: వెల్లుల్లి ఘాటుగా ఉండి తినలేకపోతే, ఒక స్పూన్ తేనెతో కలిపి తీసుకోండి. ఇది బరువు తగ్గడానికి కూడా అద్భుతంగా పనిచేస్తుంది.

# ఉసిరి వీరికి విషంతో సమానం..!

ఆరోగ్య స్పృహ ఉన్నవారు చాలా మంది తమ ఉదయాన్ని గ్లాసుడు ఉసిరి రసంతో ప్రారంభిస్తారు. ఆయుర్వేదంలో ఉసిరితో ఎన్నో ప్రయోజనాలు ఉన్నాయి. విటమిన్ సి, యాంటీఆక్సిడెంట్లకు నిలయమైన ఈ పండు, రోగనిరోధక శక్తిని పెంచడంలో అద్భుతంగా పనిచేస్తుంది. అయితే కొన్ని రకాల ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఉసిరి తీసుకోవడం ప్రాణాంతకమని వైద్యులు హెచ్చరిస్తున్నారు. ఉసిరి సాధారణంగా చక్కెరను నియంత్రించడంలో సహాయపడుతుంది. కానీ ఇప్పటికే తక్కువ రక్త చక్కెర స్థాయిలు (హైపోగ్లైసీమియా) ఉన్నవారు దీనిని ఎక్కువగా తింటే ప్రమాదంలో పడతారు. ముఖ్యంగా మధుమేహం కోసం మందులు తీసుకుంటున్న వారికి చక్కెర స్థాయిలు అకస్మాత్తుగా పడిపోవడం తీవ్రమైన ప్రమాదాలకు దారితీస్తుంది. ఉసిరిలో పొటాషియం, ఆక్సలేట్ పుష్కలంగా ఉంటాయి. మూత్రపిండాల్లో రాళ్ల సమస్యలు ఉన్నవారికి లేదా దీర్ఘకాలిక మూత్రపిండ వ్యాధులతో బాధపడుతున్నవారికి ఈ పండు చాలా ప్రమాదకరం. ఆక్సలేట్ రాళ్లు ఏర్పడే ధోరణిని మరింత పెంచుతుంది. ఇది పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తుంది. అలాగే శస్త్రచికిత్స జరిగినవారు లేదా జరగబోయేవారు ఉసిరికాయకు దూరంగా ఉండటం ఉత్తమం. ఉసిరికాయ రక్తం గడ్డకట్టడాన్ని నిరోధిస్తుందని అధ్యయనాలు వెల్లడించాయి. దీని ఫలితంగా శస్త్రచికిత్స సమయంలో అధిక రక్తస్రావం అయ్యే ప్రమాదం పెరుగుతుంది. వైద్యుల ప్రకారం ఏదైనా శస్త్రచికిత్సకు కనీసం రెండు వారాల ముందు ఉసిరికాయ తినడం మానేయాలి. ఉసిరి పుల్లగా, ఆమ్ల స్వభావం కలిగి ఉంటుంది. గుండెల్లో మంట లేదా జీర్ణాశయ సమస్యలతో బాధపడేవారు ఖాళీ కడుపుతో ఉసిరి తినడం వల్ల అసౌకర్యం పెరుగుతుంది. ఇందులో ఉండే పీచుపదార్థం జీర్ణక్రియకు సహాయపడినప్పటికీ, కడుపులో పుండ్లతో బాధపడేవారికి దీనిలోని అధిక ఆమ్లం బాధాకరంగా ఉంటుంది. ఉసిరి కాలేయాన్ని శుభ్రంగా ఉంచడానికి సహాయపడుతుంది. కానీ దీనిని అల్లం లేదా మిరియాలతో కలిపి తీసుకోవడం వల్ల కాలేయ ఎంజైమ్‌లపై అదనపు ఒత్తిడి పడుతుంది. దీర్ఘకాలంలో ఇది కాలేయ పనితీరును తగ్గించగలదని నిపుణులు భావిస్తున్నారు.

# ఐపీఎల్-2026కు సర్వం సిద్ధం...

## సన్‌రైజర్స్ కు అదొక్కటే సమస్య!



ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్ (మార్చి 28) ప్రారంభమవుతున్న వేళ, సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఎస్ఆర్ హెచ్) జట్టును చాలా కాలంగా వెంటాడుతున్న పాత సమస్యే మళ్లీ తెరపైకి వచ్చింది. సరికొత్త ఆటగాళ్లతో మరింత పదునెక్కిన విధ్వంసకర బ్యాటింగ్ లైనప్ ఒకవైపు ఆశలు రేపుతుంటే, మరోవైపు బలహీనమైన బౌలింగ్ యూనిట్ తీవ్ర ఆందోళన కలిగిస్తోంది. ఈ బౌలింగ్ బలహీనతను అధిగమించి ఈసారైనా టైటిల్ రేసులో నిలవగలరా అనే సందేహాలున్నాయి. ఆరెంజ్ ఆర్మీ ఈ సవాలును ఎలా ఎదుర్కొంటుందో చూడాలి. రెగ్యులర్ కెప్టెన్ పాట్ కమిన్స్ ఫిట్ నెస్ సమస్యలతో కొన్ని మ్యాచ్ లకు దూరంగా ఉండనున్నాడు. అతడి స్థానంలో ఇషాన్ కిషన్ జట్టును నడిపించనున్నాడు. రేపు శనివారం జరిగే టోర్నీ ప్రారంభ మ్యాచ్ లో డిఫెండింగ్ ఛాంపియన్ రాయల్ చాలెంజర్స్ బెంగళూరు జట్టుతో సన్ రైజర్స్ తన తొలి మ్యాచ్ ఆడనుంది.

**బలం: విధ్వంసకర బ్యాటింగ్ లైనప్**

సన్‌రైజర్స్ హైదరాబాద్ బలం గురించి మాట్లాడాలంటే ముందుగా ప్రస్తావించాల్సింది వారి బ్యాటింగ్ గురించే. టోర్నీలోనే అత్యంత ప్రమాదకరమైన బ్యాటింగ్ లైనప్‌లలో ఒకటిగా సన్ రైజర్స్ నిలుస్తుంది. ఓపెనర్లు ట్రావిస్ హెడ్, అభిషేక్ శర్మ పవర్‌ప్లేలో ఎలాంటి బౌలింగ్ దాడినైనా చీల్చి చెండాడగలరు. వీరిద్దరూ ఆరంభంలో సృష్టించే విధ్వంసం జట్టుకు భారీ స్కోరు పునాది వేస్తుంది. మిడిల్ ఆర్డర్‌లో హెన్రిచ్ క్లాసెన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఇషాన్ కిషన్ వంటి భయంకరమైన బ్యాటర్లు ఉన్నారు. వీరు కేవలం అధిక స్ట్రైక్ రేట్‌తో ఆడటమే కాకుండా, భారీగా పరుగులు సాధించగల సత్తా ఉన్నవారు. వీరికి తోడు ఈసారి లియామ్ లివింగ్‌స్టోన్, జాక్ ఎడ్వర్డ్స్, సలీల్ అరోరా వంటి పవర్ హిట్టర్లు జట్టులోకి రావడం బ్యాటింగ్ విభాగానికి మరింత బలాన్ని చేకూర్చింది. ఈ లైనప్‌తో ఎంత పెద్ద లక్ష్యాన్నైనా ఛేదించగల, లేదా భారీ స్కోరును నిర్మించగల సత్తా సన్‌రైజర్స్‌కు ఉంది.

**బలహీనత: ఆందోళన కలిగిస్తున్న బౌలింగ్**

సన్ రైజర్స్ జట్టుకు అతిపెద్ద ఆందోళన వారి బౌలింగ్ విభాగమే. మహమ్మద్ షమీ జట్టును వీడటంతో పేస్ విభాగం కొంత బలహీనపడింది. ప్యాట్ కమిన్స్ నాయకత్వంలోని పేస్ దళంలో హర్షల్ పటేల్, జయదేవ్ ఉనద్కత్, శివమ్ మావి, బ్రైడన్ కార్స్ వంటి ఆటగాళ్లు ఉన్నప్పటికీ, అగ్రశ్రేణి జట్లలా స్థిరంగా వికెట్లు పడగొట్టే సామర్థ్యం వీరిలో ఎంతమందికి ఉందనేది ప్రశ్నార్థకమే. స్పిన్ విభాగం పరిస్థితి మరింత ఆందోళనకరంగా ఉంది. హర్ష్ దూబే, జీషన్ అన్సారీ, కమిందు మెండిస్ వంటి పెద్దగా అనుభవం లేని స్పిన్నర్లతో బరిలోకి దిగుతోంది. ముఖ్యంగా స్లో పిచ్‌లపై ఈ స్పిన్ బలహీనత జట్టుకు తీవ్ర సమస్యగా మారే ప్రమాదం ఉంది. ప్రత్యర్థి జట్లను తక్కువ స్కోరుకే కట్టడి చేయడంలో బౌలర్లు విఫలమైతే, ప్రతీ మ్యాచ్‌లోనూ బ్యాటర్లపై తీవ్ర ఒత్తిడి పడుతుంది.

**అవకాశాలు - ప్రమాదాలు**

ఈ సీజన్‌లోనూ సన్‌రైజర్స్ తమ "అల్ట్రా-అగ్రెసివ్" బ్యాటింగ్ శైలిని పూర్తిగా నమ్ముకుని ఆడే అవకాశం ఉంది. బ్యాటింగ్‌లో ఉన్న లోతును ఉపయోగించుకుని భారీ స్కోర్లు సాధించడం ద్వారా ప్రత్యర్థులను ఒత్తిడిలోకి నెట్టవచ్చు. బౌలర్లు కాస్త క్రమశిక్షణతో బౌలింగ్ చేసి తమ పాత్రలకు న్యాయం చేస్తే, చాలా మ్యాచ్‌లను కేవలం బ్యాటింగ్ బలంతోనే గెలవగల సత్తా సన్ రైజర్స్ కు ఉంది. లియామ్ లివింగ్‌స్టోన్ వంటి కొత్త ఆటగాళ్లు తమ సత్తా చాటి మ్యాచ్ విన్నర్లుగా మారేందుకు ఇదొక మంచి అవకాశం.

అయితే, సన్‌రైజర్స్‌కు అతిపెద్ద ప్రమాదం వారి ఆటతీరే. పరిస్థితులకు తగ్గట్లు ఆడకుండా అతి దూకుడు ప్రదర్శించడం కొన్నిసార్లు బెడిసికొట్టవచ్చు. గత సీజన్‌లో ఇదే వ్యూహం కొన్ని కీలక మ్యాచ్‌లలో జట్టు ఓటమికి కారణమైంది. ముఖ్యంగా సమతూకంగా ఉన్న జట్లతో ఆడేటప్పుడు, బౌలింగ్ బలహీనత కారణంగా చివరి ఓవర్లలో మ్యాచ్‌లను చేజార్చుకునే ప్రమాదం ఉంది. ఒకవేళ ఏదైనా మ్యాచ్‌లో బ్యాటింగ్ విభాగం విఫలమైతే, ఆ స్కోరును కాపాడగల సత్తా ప్రస్తుత బౌలింగ్ యూనిట్‌కు లేదనేది వాస్తవం. కాబట్టి, సన్‌రైజర్స్ విజయం వారి బ్యాటర్ల నిలకడ, బౌలర్ల అసాధారణ ప్రదర్శనపైనే ఆధారపడి ఉంది.

**సన్‌రైజర్స్ హైదరాబాద్ పూర్తి జట్టు సభ్యులు:**

పాట్ కమిన్స్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, అమిత్ కుమార్, అనికేత్ వర్మ, బ్రైడన్ కార్స్, ఇషాన్ మలింగ, హర్షల్ పటేల్, హర్ష్ దూబే, హెన్రిచ్ క్లాసెన్, ఇషాన్ కిషన్ (తాత్కాలిక కెప్టెన్), జాక్ ఎడ్వర్డ్స్, జయదేవ్ ఉనద్కత్, కమిందు మెండిస్, క్రెయిన్స్ ఫులెట్రా, లియామ్ లివింగ్‌స్టోన్, నితీశ్ కుమార్ రెడ్డి, ఓంకార్ తర్మలే, ప్రఫుల్ హింగే, సాకిబ్ హుస్సేన్, సలీల్ అరోరా, శివమ్ మావి, శివాంగ్ కుమార్, స్మరణ్ రవిచంద్రన్, ట్రావిస్ హెడ్, జీషన్ అన్సారీ.



## వైభవ్ సూర్యవంశీ... టీమిండియాకు ఆడే అర్హత వచ్చేసింది!

భారత క్రికెట్‌లో సంచలనాలు సృష్టిస్తున్న బీహార్ యువ కెరటం వైభవ్ సూర్యవంశీ తన కెరీర్‌లో కీలక మైలురాయిని చేరుకున్నాడు. శుక్రవారం (మార్చి 27) 15వ ఏట అడుగుపెట్టిన అతను, అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ) నిబంధనల ప్రకారం భారత సీనియర్ జట్టుకు ఆడేందుకు అధికారికంగా అర్హత సాధించాడు. ఈ పరిణామంతో భారత క్రికెట్ భవిష్యత్తుపై కొత్త ఆశలు చిగురిస్తున్నాయి.చిన్న వయసులోనే వైభవ్ తన అసాధారణ ప్రతిభతో క్రీడా పండితులను ఆశ్చర్యపరిచాడు. ఇటీవల ముగిసిన అండర్-19 ప్రపంచకప్‌లో కేవలం 14 ఏళ్ల వయసులోనే భారత్‌కు ప్రాతినిధ్యం వహించి అందరి దృష్టినీ ఆకర్షించాడు. అంతేకాకుండా, ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) చరిత్రలో అత్యంత వేగంగా (కేవలం 35 బంతుల్లో) సెంచరీ పూర్తి చేసిన భారత ఆటగాడిగా ఇప్పటికే రికార్డు సృష్టించాడు. అండర్-19 స్థాయిలో కూడా అతని పేరిట అనేక ప్రపంచ రికార్డులు ఉన్నాయి. ఈ గణాంకాలే అతని ప్రతిభకు నిదర్శనంగా నిలుస్తున్నాయి. యువ ఆటగాళ్ల శారీరక, మానసిక సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని ఐసీసీ 2020లో కీలక నిబంధనను అమల్లోకి తెచ్చింది. దీని ప్రకారం, ఏ ఆటగాడైనా అంతర్జాతీయ మ్యాచ్‌లు (అండర్-19 ఈవెంట్లతో సహా) ఆడాలంటే కనీసం 15 ఏళ్ల వయసు నిండి ఉండాలి. చాలా అసాధారణ పరిస్థితుల్లో మాత్రమే జాతీయ బోర్డు అభ్యర్థన మేరకు మినహాయింపు లభిస్తుంది. ఇప్పుడు వైభవ్ వయసు నిబంధనను సహజంగానే అధిగమించడంతో, ఇకపై సీనియర్ జట్టు ఎంపికకు ఎలాంటి అడ్డంకులు లేవు.ఇక రానున్న ఐపీఎల్ 2026 సీజన్‌లో వైభవ్ రాజస్థాన్ రాయల్స్ తరఫున బరిలోకి దిగనున్నాడు. ఈ యువ సంచలనంపై ఎలాంటి ఒత్తిడి పడకుండా జట్టు యాజమాన్యం జాగ్రత్తలు తీసుకుంటోంది. ఈ విషయంపై రాజస్థాన్ కెప్టెన్ రియాన్ పరాగ్ మాట్లాడుతూ, "కెప్టెన్‌గా నా సలహా ఒక్కటే. అతను ఎక్కువగా ప్రెస్ కాన్ఫరెన్స్‌లకు హాజరు కాకూడదు. మీడియాను ఎక్కువగా అనుసరించకూడదు" అని స్పష్టం చేశాడు. యశస్వి జైస్వాల్‌తో కలిసి వైభవ్ ఓపెనింగ్ చేసే అవకాశాలున్నాయని కూడా పరాగ్ సూచనప్రాయంగా తెలిపాడు.

# రాజుగారి వారసుడు నాలుగేళ్లగా ఖాళీగానే!



స్టార్ ప్రొడ్యూసర్ ఎమ్.ఎస్.రాజు వారసుడిగా ఎంట్రీ ఇచ్చిన సుమంత్ అశ్విన్ టాలీవుడ్ జర్నీ గురించి చెప్పాల్సిన పనిలేదు. -తూనీగ తూనీగ- చిత్రంతో ఎంతో గ్రాండ్‌గా ఎంట్రీ ఇచ్చిన సుమంత్ కొన్నాళ్ల పాటుబిజీగానే కనిపించాడు. -అంతకు ముందు ఆ తర్వాత-, -లవర్స్-, -కేరింత-, -ఫ్యాషన్ డిజైనర్- లాంటి చిత్రాలతో తనదైన ముద్ర వేసాడు. ముఖ్యంగా యూత్ ఫుల్ ఎంటర్ టైనర్లతో యువతకు బాగా కనెక్ట్ అయ్యాడు. కానీ కొన్ని వైఫల్యాలు సుమంత్ ను రేస్ నుంచి వెనక్కి నెట్టాయి? అన్నది అంతే వాస్తవం. ఈ యువ హీరో గత నాలుగేళ్లుగా వెండి తెరకు దూరంగా ఉంటున్నాడు.చివరగా 2022లో రిలీజ్ అయిన -7 డేస్ 6 నైట్స్- చిత్రం తర్వాత ఆయన మరే చిత్రంలోనూ నటించలేదు. -7 డేస్ 6 నైట్- చిత్రాన్ని ఎమ్.ఎస్. రాజు దర్శకత్వంలోనే రిలీజ్ అయింది. ఆ సినిమాపై తండ్రీ కొడుకులిద్దరు చాలా ఆశలే పెట్టుకున్నారు. కానీ ఆ చిత్రం బాక్సాఫీస్ వద్ద సోసోగానే నిలిచింది. ఆ సినిమా విడుదలైనప్పటి నుండి ఇప్పటి వరకు అంటే దాదాపు నాలుగేళ్లుగా సుమంత్ నుంచి మరో అనౌన్స్‌మెంట్ రాలేదు. ప్రస్తుతం టాలీవుడ్‌లో విపరీతమైన పోటీ నెలకొంది. ప్రతి నెలా కొత్త హీరోలు పరిచయమవుతున్న తరుణంలో నాలుగేళ్ల లాంగ్ గ్యాప్ అనేది యంగ్ హీరో కెరీర్‌కు కొంత ఇబ్బందికరమైన విషయమే.ఒకప్పుడు వరుస సినిమాలతో బిజీగా ఉన్న సుమంత్ అశ్విన్ పూర్తిగా ఖాళీగా ఉండటం ఆయన అభిమానులను కూడా ఆశ్చర్యానికి గురి చేస్తోంది. అయితే ఈ విరామం కేవలం కథల వేట కోసమేనా లేక ఇతర వ్యాపార రంగాల్లో బిజీగా ఉండటం వల్లేనా అనే సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. సుమంత్ అశ్విన్ తన తండ్రి నిర్మాణ సంస్థ అయిన సుమంత్ ఆర్ట్ ప్రొడక్షన్స్ బాధ్యతలతో బిజీగా ఉన్నారా? అంటే ఆ సంస్థ కొంత కాలంగా సినిమాలు కూడా నిర్మిచడం లేదు. ఆ సంస్థలో చాలా సెలక్టివ్ గా సినిమాలు నిర్మిస్తుంటారు. ప్రస్తుతం నిర్మాణ వ్యయం కూడా బాగా పెరిగిపోయిన సంగతి తెలిసిందే.దీంతో చాలా సంస్థలు నిర్మాణం వైపు ఆసక్తి చూపించడం లేదు. ఈ సంస్థ కూడా అదే ఫేజ్ లో ఉందా?ఙ అన్న సందేహాలు కూడా వ్యక్తమవుతున్నాయి. ఈ గ్యాప్ లోనే సుమంత్ వైవాహిక జీవితంలోకి అడుగు పెట్టాడు. దీపిక అనే అమ్మాయితో అతడి వివాహం జరిగింది. పెళ్లి తర్వాత పూర్తిగా సినిమాలకు దూరమవ్వడం ఆసక్తికరం. మరి రాజుగారి వారసుడు నాలుగేళ్లుగా సైలెంట్‌గా ఉన్నా? లోలోపల ఏదైనా బలమైన ప్లానింగ్ జరుగుతోందా? అన్నది తెలియాలి. త్వరలోనే ఒక క్రేజీ ప్రాజెక్టుతో సుమంత్ అశ్విన్ ప్రేక్షకుల ముందుకు రావాలని అభిమానులు కోరుకుంటున్నారు.



సాక్షి మాలిక్ ఒక ప్రో లాగా అథ్లెయిజర్‌ను ఎలా చంపాలో చూపిస్తుంది

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com